Reg. No. 1118. విడివత్రికఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Wednesday, 10-3-43 No. 299

అమెరికా సహాయం విషయమై రష్యా విచిత్ర వైఖరి

మాస్కోలో అమెరికా రాయబారి ప్రకటన - వాషింగుటనులో ఆందోళన

మాస్కో, మార్చి 9:—

కుబిషేవ్ నుంచి కొద్ది రోజుల క్రితమే మాస్కోకు వచ్చిన యునైటెడ్ స్టేట్సు రాయబారి అడ్మిరల్ స్టాండ్లీగారు బ్రిటను, అమెరికా పత్రికా విలేఖరుల సమావేశంలో ముచ్చటిస్తూ ఇట్లు అన్నారు:—

"అరువు కవులు పద్ధతి ద్వారానే కాకుండా, రెడ్ క్రాసుద్వారానూ, అమెరికన్ - రష్యన్ సహాయకసంస్థ ద్వారానూ రష్యాకు చాలినంత సహాయం లభిస్తూవుంటున్న దన్న విషయం రష్యా పత్రికలు గమనిస్తున్నవా లేవా అని నే నిక్కడకు వచ్చింది మొదలు కొని జాగ్రత్తగా పరిశీలన చేస్తున్నాను. కాని, రష్యాపత్రికలుగాని ప్రముఖులుగాని ఆవిషయాన్ని గురించి ప్రస్తావించడు ఇంత వరకు నేను చూడలేదు"

దీనికి కారణం

అమెరికా చేస్తున్న సహాయాన్ని గురించి రష్యాఅధికారులు రష్యన్ ప్రజలకు ఎందు చేత తెలియచెప్పడంలేదు అన్న ప్రశ్నకు స్టాండ్లీగా రిట్లా చెప్పారు. "తా మొక్కరమే ఈ యుద్ధంలో పోరాడుతున్నామనే భావం తమదేశంలోనూ, బయటనూ వ్యాపింపచేయవలె నని రష్యనులు ప్రయత్నిస్తున్నట్లు తోస్తుంది. ఇతరుల సహాయాన్ని అంగీకరించకుండా, కేవలం తమ స్వశక్తి మీదనే ఆధారపడి తా మీ యుద్ధాన్ని నిర్వహిస్తున్నామని చెప్పుకోటానికిగాను రష్యనులు యత్నిస్తున్నారనుకుంటాను."

వాషింగ్టనులో ఆశ్చర్యం

వాషింగుటన్, మార్చి 9:—

అడ్మిరల్ స్టాండ్లీగారు చేసిన ప్రసంగం వాషింగుటన్‌లో చాలా ఆశ్చర్యం కలుగజేసింది. రష్యా, అమెరికాలకు గల సంబంధాన్ని స్పష్టీకరించనగలంతలకై యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వాన్ని తొందరచేయటమే ఇందలి విశేషమని రాజకీయ పరిజ్ఞాత లభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వంతో ఆలోచించలేదని వెల్సు ప్రకటన

యు. స్టే. ప్రభుత్వసహాయ కార్యదర్శి సమ్నర్ వెల్సుగారు రష్యాగురించి అడ్మిరల్ స్టాండ్లీగారు చేసిన ప్రసంగంయొక్క పూర్తి వివరాలు తమకు వెంటనే పంపవలసిందని అడ్మిరల్ స్టాండ్లీగారికి తెలియజేశారు. ఇంతవరకు స్టాండ్లీగారి దగ్గిరనుంచి తమకు సమాధాన మేమీ రాలేదనీ, ఈ పరిస్థితిలో తామంతకంటె ఎక్కువ వ్యాఖ్యానం చెయ్యదలుచుకోలేదని చెప్పుతూ, ఈ క్రింది మాటలుమాత్రం అన్నారు.

"స్టాండ్లీగారు ముందుగా యు. స్టే. ప్రభుత్వంతో సంప్రదించి ఈ ప్రసంగం చేసి వుండలేదు.

"అక్షరాజ్యాలను సంపూర్ణంగా వోడించి మిత్రరాజ్యాల ప్రజలకు స్వాతంత్ర్యాన్నీ, అభద్రతనూ చేకూర్చేందుకై మిత్రరాజ్యాలు ఈ మహాసంరంభంలో ఏకీభవించినవి. ఈ మిత్రరాజ్యాల ఒడంబడిక పరస్పరం సంపూర్ణ విశ్వాసంమీద ఆధారపడక పోయినట్లయితే ఈ మైత్రి ఎందుకూ కొరగానిదేను. అలాంటి మైత్రి, విశ్వాసము న్నూ మిత్రరాజ్యాలన్నిటిమధ్యనూ సంపూర్ణంగా వున్నవనే నేను నమ్ముతున్నాను. అడ్మిరల్ స్టాండ్లీగారు చెప్పిన మాటలేనైనా, ఈ మైత్రినీ, ఈ విశ్వాసాన్నీ సందేహిస్తూ చెప్పినవి కావని నాకు సంపూర్ణ విశ్వాసంకద్దు. ఇప్పటికింతకంటే ఎక్కువ చెప్పదలచుకోలేదు."

'చాలా శోచనీయం'

ఫారిన్ ఎఫెయర్సుకమిటి ప్రతినిధి సభ్యులు నాల్ బ్లూంగారు స్టాండ్లీ ఆడిన మాటలు చాలా శోచనీయమైనవని విమర్శించారు. తాము రష్యన్ వార్తాపత్రికలను తిరగవేసి చూచామనీ, మాస్కోకు అమెరికావారు చేసిన సైనికసహాయాన్ని గురించి పూర్తిగా వాటిల్లో ప్రకటించబడినట్లు తెలుసుకున్నామనీ అన్నారు.

వెండెల్ విల్కీగారి విమర్శ

యు. స్టే. ప్రభుత్వానికీ, రష్యాకుగల సంబంధాలను గురించి యు. స్టే. ప్రభుత్వాధికారు లీమధ్య చేస్తున్న ప్రకటనలు చాలా అనాలోచితంగా వుంటున్నవని వెండెల్ విల్కీగారన్నారు.

విల్కీగారింకా ఇట్లా చెప్పారు:—"యుద్ధం ముగిసింతర్వాత రష్యాకు మనం అడ్డు తగలవచ్చుననే అర్థం వచ్చేట్టు ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు రష్యను ప్రభుత్వం మనతో రెండువిధాలుగా ప్రవర్తిస్తున్నదని ఇంకోప్రతినిధి సూచించాడు. ఈ రెండు ప్రకటనలూ నిజమైనవనిగానీ, ఇలా మాట్లాడటం వివేకమని గానీ నేను నమ్మలేదు. ఇలాంటి అనాలోచితమైన ప్రకటనలవల్ల మనకు ఎక్కువ హాని మాత్రమే జరుగుతుంది. ఇప్పుడు గానీ, ఇకముందుగానీ రష్యాను ప్రతిఘటించవలెననే వుద్దేశం అమెరికాలో ఎవ్వరికీలేదని నే నెరగుదును. ఆవిధంగానే రష్యాకు ఆయుధ సామగ్రి సరఫరాచేయటం వల్లగానీ, ఇతర రంగాల్లో పోరాడటంవల్లగానీ రష్యాకు మనం సహాయంచేస్తున్న విషయం తెలియగ రష్యనులున్నూ లేరు. అదీనాకు తెలుసు.

"యుద్ధ నిర్వహణములోనూ, సైనిక నష్టములోనూ అందరికంటె అధికంగా తాము ఎక్కువ భారం వహిస్తున్నామని రష్యనులు తలుస్తున్నారు. ఇప్పుడే కాదు చాలా కాలమునుంచికూడా ఈ మాట వాస్తవమే. అమెరికావారు యెక్కువ సప్లయిలను అంపక తున్నమాట నేను అంగీకరిస్తాను. మన సహాయాన్ని గురించి చెప్పుకోవలసినంతగా వారు చెప్పటములేదన్నమాట కూడా వాస్తవం కావచ్చు. యూరోపులో రెండో రంగము ప్రారంభించి తమ భారాన్ని తగ్గించటము మన కర్తవ్యమని రష్యనులు చాలా కాలంగా భావిస్తూవున్నారు. ఈ వ్యూహం మిత్రరాజ్యాలకు శ్రేయస్కరమని కూడా వారు నమ్ముతూ వచ్చారు. మన సైనికాధికారులు మాత్రము మరొక విధముగా యోచించారు. ఏది సరియైన మార్గమో భావి చరిత్ర రుజువు చెయ్యగల్గుతుంది. సెన్సారు చేయబడిన వార్తల ద్వారాను తమ తమ పనుల మంచి చెడ్డలను గురించి తమ తమ ప్రజలకు నచ్చజెప్పుకు నేందుకై ప్రతి దేశమూ చేసుకునే ప్రచారం ద్వారాను మన మిప్పుడే దీ నిర్ణయించ లేము."

(4 వ పేజీ చూడుడు)

భారత అసెంబ్లీ:

యుద్ధప్రయత్నము

(*)

ప్రజలతో ప్రభుత్వమువారు సంప్రదించుటలేదు

న్యూఢిల్లీ, మార్చి 9:—

యుద్ధచర్యలను గూర్చియు, యీకముందు భారతదేశమునకుండవలసిన ప్రతిపత్తి, దేశ సౌభాగ్యమునకు సంబంధించిన విషయముల నుగూర్చియు ప్రభుత్వమువారికి తెలుపుకొనుటకు ప్రజలకిప్పటికంటె యెక్కువ అవకాశములుండవలెనని విషయమును చర్చించుటకై హుసేన్ భాయ్ లాంబీగారు ప్రతిపాదించిన కోతి తీర్మానము నేడు భారత శాసనసభలో వోటులేకుండ నిరాకరింపబడెను.

యుద్ధమునకు సంబంధించిన విషయములలో ప్రభుత్వమువారు ప్రజల నాలోచించుట లేదనియు, భారతదేశ ప్రతిపత్తి గూర్చియు, రాష్ట్రములలో ప్రభుత్వ విధానము మున్నగు ముఖ్యవిషయములను గూర్చియు ప్రజలు తమ అభిప్రాయమును ప్రకటించ నవకాశము లేకపోయెననియు హుసేన్ భాయ్‌గారు చెప్పిరి.

సర్ సుల్తాన్ అహమ్మద్‌గారు

నేషనల్ డిఫెన్సు కౌన్సిలు, జాతీయ యుద్ధరంగము, మున్నగు సంస్థల నేర్పరిచి కేంద్రప్రభుత్వమువారు అన్నివిషయములను ప్రజలకు తెలుపుచున్నారనియు రాష్ట్రీయ యుద్ధకమిటీలు గూడ పనిచేయుచున్నవనియు ప్రభుత్వమువారింకను ప్రయత్నములు చేయవలెనని ప్రతిపాదకుని యుద్దేశ్యమైనచో ఆయన రాష్ట్రీయ గవర్నరుకును, తనకు సూచనలు చేయుచో నని విచారింపబడును అని సభానాయకుడగు సర్ సుల్తాన్ అహమ్మదుగారు చెప్పిరి.

పూర్తిగా ప్రజల సహాయము పొందుటలేదు

జాతీయ యుద్ధరంగ' మెట్లు పనిచేయుచున్నదో గ్రిఫిత్సుగారు వివరించి అది యింకను బాగుగా పనిచేయుటకు ప్రజలు మంచి సూచనలను గావింపవలెనని కోరెను. సభ్యులు యుద్ధసభలు గావించుచో అందుకగు ఖర్చు భరించుటకు గ్రిఫిత్సుగారంగీకరించిరి.

ప్రజలు తోడ్పడ నిద్దరు గానుండిరి. గాని ప్రభుత్వమువారు ప్రజల సహాయమును పూర్తిగా పొందుటలేదని గయాజుద్దీన్‌గారు చెప్పిరి.

జాతీయ ప్రభుత్వ మేర్పడువరకు జాతీయ యుద్ధరంగము నిజముగా 'జాతీయము' కాదని సర్దార్ శాంతసింగుగారనిరి.

ఈయుద్ధము దేశభద్రత కొరకును, అంతర్జాతీయ సుహృద్భావ మేర్పడుటకును జరుగుచున్నదను భావమును కార్మికులలో వ్యాపింపజేసినవారు కార్మికసంస్థలని జమ్నాదాసు మెహతాగారనిరి.

జాతీయ యుద్ధరంగములో ప్రజాప్రతినిధులను అనధికారులనుచేయ లేననియు, ఇందుకుగాను చెరసాలలలో నున్నవారిని విడుదల చేయవలసివచ్చుననియు పండిత నీలకంఠదాసుగారు చెప్పిరి.

ప్రభుత్వమువారికి తోడ్పడు నొక పార్టీ యుండవలె నను ఉద్దేశ్యముతో ప్రస్తుతి యుద్ధప్రయత్నములు కొనసాగింపబడుచున్నవని టి. టి. కృష్ణమాచారిగారు చెప్పిరి.

తీర్మానము వోటులేకుండ నిరాకరింపబడెను.

భారతశాసనసభ సమావేశము

'యుద్ధస్థితిని బట్టియు, ప్రపంచములో జరుగుచున్న గొప్ప పరివర్తనలలో భారతదేశ మాక్రమింపవలసిన స్థానమును బట్టియు తరుచుగా భారతశాసనసభను సమావేశపరుపవలె నని కోరుటకు హుసేన్ భాయ్ లాంబీగారొకతీర్మానము ప్రతిపాదించిరి.

సర్ సుల్తాన్ అహమ్మద్ ప్రత్యుత్తరం

ప్రభుత్వపక్షమున సర్ సుల్తాన్ అహమ్మద్‌గారిట్లు చెప్పిరి:—

తరుచుగా సభ సమావేశము కావలెనని సభ్యులు కోరుచున్నట్లు నర్చలో స్పష్టమగుచో, జూలై ఆఖరునగాని, ఆగస్టు ప్రారంభమునగాని ఒక సమావేశమును, అక్టోబరు ఆఖరునగాని, నవంబరు ప్రారంభమునగాని మరియొక సమావేశమును జరుపవ ప్రభుత్వమువారు సిద్ధముగానున్నారు. ఇట్లుచేసినచో ఒక సమావేశమునకును మరియొక సమావేశమునకు మధ్య అంతరము చాల తగ్గినదగును. సభవల్ల కలుగుచున్న ఉపయోగమును సభ్యులు గ్రహించినందులకు సంతోషించుచున్నాను.

నిర్ణయం నేడు జరుగును

(:)

బొంబాయిలో నాయకుల ఇష్టాగోష్టి

బొంబాయి, మార్చి 9:—

నేడుమధ్యాహ్నము బొంబాయిలో ఎం. ఆర్. జయకరుగారి భవనములో సర్ తేజబహదరు సప్రూ, సర్ జగదీశప్రసాదు, సర్ హెచ్. పి. మోడీ, వి. డి. సావర్కరు, భూలాభాయి దేశాయి, ఎస్. ఏ. బ్రెల్వీ, సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, సర్ అర్దేషిర్ దలాలు, జె. ఆర్. డి. తాతా, వాల్చందు హీరాచందు, మాస్టరు తారాసింగు, దేవదాసుగాంధి, సింధు మాజీప్రధానమంత్రి అల్లాబక్సు, సర్ సి. బి. మెహతా, కె. ఎం. మున్షీగార్లను మరికొందరును సమావేశమైరి. సి. రాజగోపాలాచారిగారు రేపువుదయమున బొంబాయిచ్చి రేపటిసభలో పాల్గొనెదరు. నేడు మధ్యాహ్నము 3 గంటలు మొదలు సాయంకాలము 6 గంటలవరకును మూడు గంటలసేపు యిష్టాగోష్టిగా వీ రందరును ప్రస్తుత రాజకీయపరిస్థితులనుగురించి చర్చించిరి. రేపు మధ్యాహ్నము 3 గంటలకు మరల సభ జరుగును.

నిర్ణయం రేపు జరుగును

నేడు సాయంకాలము విలేఖరులతో సర్ తేజబహదరు సప్రూగారు ఇట్లు చెప్పిరి:—

"ఇటీవల ఢిల్లీలో నా అధ్యక్షతకింద జరిగిన స్వతంత్ర భారతనాయకుల సభకును నేడు జరిగిన సభకును యెట్టి సంబంధమును లేదు. నేడు యెట్టి నిర్ణయమును జరుగలేదు. రాజగోపాలాచారిగారి రాక కొరకే మందరము నిరీక్షించుచున్నాము. రేపటిసభలో సి. ఆర్. గారు కూడా పాలుగొనెదరు. అపుడు బహుశా వకనిర్ణయము జరుగగలదు."

భారతవాణిజ్య పారిశ్రామిక సంఘముల ఫెడరేషను అధ్యక్షుడు జి. ఎల్. మెహతాగారును, జి. డి. బిర్లాగారునుకూడా నేడు సభకువచ్చిరి.

ఎన్. ఆర్. సర్కారుగారు

ఎన్. ఆర్. సర్కారుగారు సభకు రాజాలపోయిరి. అందుకు విచారంతెలుపుచు సర్కారుగారు తంతి పంపిరి.

వర్తకవ్యవసాయదారులతో ఫిలిప్సు సంభాషణ

బొంబాయి, మార్చి 9:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షుడు రూజువెల్టుగారి స్వంత ప్రతినిధి విలియం ఫిలిప్సుగారు గొప్ప భారతపారిశ్రామిక సంఘముల యజమానులైన సర్ హెచ్. పి. మోడీ, సర్ అర్దేషిర్ దలాలు, జె. ఆర్. డి. తాతా, సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, జి. డి. బిర్లా, సర్ సెసువాడియా, సర్ మనీలాలు మెహతా, వాల్చందు హీరాచందు భారతీయ వర్తకులసంఘముల అధ్యక్షులుహరిదాసుమాధవదాసు, భారతవాణిజ్య పరిశ్రమల సంఘముల ఫెడరేషను అధ్యక్షుడు జి. ఎల్. మెహతా, ఏ. డి. శ్రాఫు, ఎం. ఏ. మాస్టరుగార్లతోను బొంబాయి పోర్టుట్రస్టు అధ్యక్షుడు సర్ బి. రామారావు, పండిత జవహర్‌లాలునెహ్రూగారి రెండవ చెల్లెలును హతేసింగుగారి భార్యయును అయిన శ్రీమతి కృష్ణగార్లతోను నేడు బొంబాయిలో మాటలాడిరి.

ఘుజనవీగారి అభిప్రాయము

ఢిల్లీ, మార్చి 9:—

దేశములో యేర్పడిన అవస్థంభనమును తొలగించుటను గురించి యిటీవల కే. ఎం. మున్షీగారు, చేసిన స్టేటుమెంటు పత్రికలలో ప్రకటించబడెను. దీని నా మోదించుచు భారత అసెంబ్లీ సభ్యుడును, భారతజాతీయ మహమ్మదీయ సంఘము అధ్యక్షుడును అయిన సర్ అబ్దుల్ హలీం ఘుజనవీగారు నిన్నను ఢిల్లీనుండి యిటుల నొక ప్రకటన చేసిరి.

"మున్షీగారి స్టేటుమెంటులోని విషయములను నేను ఆమోదించుచున్నాను. వారు చేసిన సూచనలను గురించి వెంటనే నాయకులు సమావేశపరచి వీలైనంత అచిరకాలములోనే సమాధానము కలుగగలదని నాకు గట్టినమ్మకము కలిగినది. నాయకు లందరును వెంటనే గట్టిపట్టుదలతో అన్ని విషయములను గురించియును సంపూర్ణముగా చర్చించవలెను. ప్రస్తుతము దేశములో మిక్కిలి ప్రమాదకరమైన స్థితియేర్పడినది. బొంబాయిలో రేపు సమావేశము కానున్న నాయకులు బాగుగా నాలోచించి ప్రజల కర్తవ్యమును స్పష్టముగాను నిర్ధారణగాను చెప్పడం దెవరనినే నాశించుచున్నాను. యుద్ధము నిమిత్తమును, శాంతి నిమిత్తమును కూడా అచిరకాలములోనే స్థిరమైన సమాధానముకుదురుటకు ముఖ్యావసరమైయున్నది."

గాంధి వ్రతకడము బ్రిటను అదృష్టము

(:)

ప్రభుత్వవిధానము గూర్చి లాస్కి విమర్శ

లండను, మార్చి 9:—

గాంధిగారి ఉపవాసంవల్ల ఏర్పడిన పరిస్థితులగూర్చి ప్రొఫెసరుహారల్డులాస్కిగారు రెయినాల్డు న్యూసు పత్రికలో ఇట్లు వ్రాసిరి.

"గాంధిగారు పూనిన యీ నిరాహారదీక్షలో వారు మృతినొందకపోవుటవలన బ్రిటను దొరతనమువారు మిక్కిలి అదృష్టవంతులనియే నేను తలచుచున్నాను. ఈ దీక్షలో గాంధిగారు మృతినొందియుండినయడల ఇండియా బ్రిటను దేశములమధ్య విరోధభావము మరల చక్కబరుచుటకు వీలులేకుండునట్లు అత్యధికముగా యేర్పడియుండును. ఇదియిటుల జరుగుట మహా విషాదకరమనుట కెట్టి సంశయమునులేదు. మంత్రివర్గమువారు భారతదేశ స్వాతంత్ర్య సమస్యను పూర్తిగా అధ్యాన్నము చేసిరి. "చేసినది అత్యల్పము. దానినైనను యుక్త సమయము మించిపోయిన పిమ్మట మిక్కిలి ఆలస్యముగానే చేసిరి." అని మరొక సందర్భంలో చర్చిలుగారు ప్రయోగించిన వాక్యము మంత్రివర్గము వారవలంబించుచున్న పద్ధతులకు సిసలైన వివరణమే అని నేను తలచుచున్న మాట నిజమే.

"సర్ స్టాఫర్డు క్రిప్సుగారు యిండియావెళ్లి కాంగ్రెసు నాయకులతో జరిపిన రాయబారములు విఫలమైనంత మాత్రమునచే భారత సమస్యను పరిష్కరించుటకు గల అవకాశములన్నియును కూడా తొలగిపోయినవనియు అదే కడపటి అవకాశమనియు బ్రిటిషు సోషలిస్టు పార్టీవారుకూడా తలచుట అత్యంత విషాదకరము. ఈ సైఖరిగాక అత్యధికమైన ఆశాభంగమును కలిగించినది. భారత సమస్యను పరిష్కరించు విషయములో హేతువాదము అసమర్థమైనదిని సోషలిస్టు పార్టీవారంగీకరించినట్లయినది. తమకు ప్రజాప్రభుత్వ విధానాభివృద్ధి విషయములో గల నమ్మకమును కూడా యీ పార్టీవారు వదులుకొన్న వారగుచున్నారు

(ప్రత్యేక విలేఖరి)

పశ్చిమ ఖండేష్‌లో పోలీసు కాల్పులు

నూరతు, మార్చి 9:—

సూరతుజిల్లాలోని ధూలియానుండి నేడు యిటుల నొక వార్తవచ్చినది.

700 మంది ప్రజలు జిల్లామేజస్ట్రేటు ఉత్తరువు నుల్లంఘించి పశ్చిమఖాండేషులో తలోడా జిల్లాలో మోర్వాదు గ్రామమునకువచ్చిరి. మత సంబంధమైన వక పుత్సవమును జరుపుటకే వీరువచ్చిరి. "మీరు లొంగిపోవలెను లేదా వెళ్లిపోవలెను," అని పోలీసువారు వారితో చెప్పిరి. ఆ గుంపువారు వినలేదు. పోలీసుహారిమీద బాణములను వదలిరి. పోలీసువారు తుపాకులను కాల్చిరి. అందువలన గుంపులో 15 మంది చనిపోయిరి. 35 మందికి గాయములు తగిలినవి.

వెరోలువై విజయలక్ష్మి పండిటు విడుదల

అలహాబాదు, మార్చి 9:—

తమ కుటుంబమునకు సంబంధించిన అత్యవసరములైన కొన్ని పనులను నెరవేర్చుకొనుటకు పండిత జవహర్‌లాలు నెహ్రూగారి పెద్దచెల్లెలు శ్రీమతి విజయలక్ష్మి పండిటుగారిని నేడు నయినిటాలు సెంట్రలు జయిలునుండి వెరోలుపై అధికారులు వదలిరి. వారమురోజులు పూర్తికాగానె యీమె మరల జయిలుకు వెళ్లవలెను.

హాక్ ఆహ్వానం- సర్కారు నిరాకరణ

కలకత్తా, మార్చి 9:—

బెంగాలు మంత్రివర్గములో చేరవలెనని ఫజలుల్ హకుగారు సర్కారుగారిని కోరిరి. తాను బెంగాలు మంత్రివర్గములో చేరజాలనందుకు విచారిస్తు సర్కారుగారు హకుగారికి వ్రాసిరని నేడు తెలిసినది.

బ్రిటిషు విమానదాడులు

లండను, మార్చి 9:—

బ్రిటిషు విమానములు జర్మనీ దక్షిణ భాగమున న్యూరెంబర్గుపై బాంబులువేసెను.

ప్రజాస్వామ్య రాజ్యాలకు రష్యాతో మైత్రికుదరకపోతే!

అమెరికా ఉపాధ్యక్షుని హెచ్చరిక

డెలావారే (ఓహియో) మార్చి 9:—

యుద్ధం ముగిసేలోపల పాశ్చాత్య ప్రజాస్వామ్య రాజ్యాలున్నూ, రష్యాయున్నూ తృప్తికరమైన సమాధానానికి వస్తేనే తప్ప మూడో ప్రపంచయుద్ధం అనివార్యమేనని యు. స్టే. ప్రభుత్వ ఉపాధ్యక్షులు హెన్రీ వాలస్‌గారిచ్చట ఒకసభలో మాట్లాడారు. రష్యాకు, యునైటెడ్ స్టేట్సుకూ సన్నిహితమైన సమాధానం ఏర్పడితేనే తప్ప, లేకపోతే జర్మనీ, రష్యాలు రెండూ త్వరలోనో, ఆలస్యంగానో తమలోతాము సంధి కుదుర్చుకోటం సంభవించవచ్చునని వాలసుగారు హెచ్చరించారు. సర్వమానవాభ్యుదయానికై ప్రజాస్వామ్యాలుచేస్తూవుండే ప్రయత్నాలకు యావన్మందీ తోడ్పడటం అవసరమని చెబుతూ, ఈపురుషాంతరంలో హిట్లరు క్రైస్తవమత ప్రతికూలు డన్నారు.

ఇతరుల జాతులకు ప్రజాస్వామ్యం

"మనం శాంతిని కోరేట్టయితే, యితర జాతులను మనం ప్రజాస్వామ్యంతో కూడిన క్రైస్తవ మతాభిప్రాయానుగుణ్యంగా చూడవలెను. మైనా ప్రజలయొక్క భౌతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడేట్టు మైనాకూ మనకు గల సంబంధం వుండాలి. ఆధ్యాత్మికంగా మనకిది ప్రయోజనకారి అనటమే కాకుండా, యుద్ధ నివారణకు తోడ్పడటమే కాకుండా, ఇతర విధాలకంటే అధికంగా మన విశ్వాసంపదను అభివృద్ధి చేస్తుంది.

మూడోయుద్ధం అనివార్యమవుతుంది

"ట్రాట్‌స్కీ విధానం ప్రకారం ప్రపంచంలో అంతటా విప్లవాన్ని ప్రవేశపెట్టవలెనని రష్యా ప్రయత్నించినప్పటికీ, రష్యాకు విరుద్ధమైన శక్తులను బ్రిటిషువారు ప్రోత్సహించినప్పటికీ, మనవల్ల కాకపోయినా, ఇతరులవల్లనైనా మూడో ప్రపంచయుద్ధం అనివార్యం కావచ్చు. లేక, ఒకటో ప్రపంచయుద్ధం తరువాత మనంచేసిన పొరపాటులు ఇప్పుడు తిరిగి మనం చెయ్యటంవల్ల యుద్ధం సంభవించవచ్చును.

అప్పిచ్చినదేశం తన టారిఫులను పెంచి, తన అప్పు చెల్లించవలసిందిగా ఇతర దేశాలను బలవంతపెట్టి, వస్తుసామగ్రిద్వారా అప్పు తీర్చటానికి సమ్మతించకపోతే, అందువల్ల కలిగే విరోధం త్వరలోగానీ, కొంతకాలానికిగానీ ముందు వ్యాపారయుద్ధానికీ, అనంతరం ప్రత్యక్ష రక్తపాతానికీ దారితీస్తుంది.

'ప్రపంచంలోకల్లా మా జాతి అగ్రగణ్యమ'నే దుర్భ్రమకు లోనుగానట్టి జర్మనుల సహాయంకూడా మనకు కావలసినదే.

క్రైస్తవమతం నిజభావం

రష్యాలో అభివృద్ధితంగా మార్పు జరుగుతున్న మార్క్సు సిద్ధాంతాలున్నూ, 20 వ శతాబ్దానుగుణ్యంగా అనువర్తించబడే ప్రజాస్వామ్యమున్నూ శాంతి యుతంగానూ, సమరసంగానూ కలిసి మెలిసి వుండటాన్ని బట్టి ప్రపంచంయొక్క భవిష్యత్తు యావత్తూ ఆధారపడివుంటుంది. క్రైస్తవమతంయొక్క నిజభావ ప్రకటన ప్రజాస్వామ్య మొక్క టేనని నా విశ్వాసం. అయితే, క్రైస్తవమతాన్ని మనం వంచన చెయ్యకుండా వుండాలంటే సామాన్య మానవసేవలో ప్రజాస్వామ్యం ఇంతకంటే ఎంతో అధికంగా నైపుణ్యం చూపించాలి.

'నావరకు నేనుంటాను' అనేపద్ధతి నవలంబించి, ఇతరజాతులను ద్వేషించేవారు నాజీ తత్వాన్నే మరోవిధంగా ప్రచారంచేస్తున్నారు. ఆ ప్రచారంయొక్క ఫలితం యుద్ధమే. ప్రజాస్వామ్యమే సాగరకతకు ఆశవంతిది. మతంద్వారానూ, విద్యద్వారానూ స్వాతంత్ర్య ప్రేమికుడైన వ్యక్తి, మానవ కల్యాణంవల్ల నిరవధికమైన ఆత్మానందం కలుగుకుందని గ్రహించగలుగుతాడు."

నిజమగు జాతీయ భద్రత

ఆకాశంమీదనూ, సముద్రాలమీదనూ అమెరికావారి ఆధిక్యతను ప్రకటించుకోటం వల్ల మనం వోట్లు సంపాదించవచ్చు, ప్రతిష్ఠను ఆర్జించవచ్చు, ధనరాసులుకూడా పేర్చుకోవచ్చు. కాని, ఈవిధమైన అమెరికన్ సామ్రాజ్య తత్వానికి మనం దాసులమైతే మా మూడో ప్రపంచయుద్ధంలో మన పుత్రపౌత్రులను బలియివ్వటానికి మనం తయారవుతున్నామన్నమాట. "ఎవరికివారే యమునాతీరే" అనే పద్ధతినిగానీ, తీవ్రమైన జాతీయ విధానాన్నిగాని అవలంబించటంచేత మనకు జాతీయ భద్రత వుండదని నాకు గట్టి నమ్మకంకలదు. 'నా దేశం వేరుగావాలి' అని ఈ సమయంలో పైకి చెప్పుకునేవారు మనదేశంలో ఇప్పుడు లేకపోవచ్చు. ఐనప్పటికీ, కొత్తరకపు ప్రత్యేకతత్వ మొకటి దేశంలో అధికంగా ప్రచార మవుతున్నది. దేశం దీనిని అవలంబించినా మూడో ప్రపంచయుద్ధం తప్పదు.

'అమెరికనులు శాంతిని కోరుతున్నారు. యుద్ధాన్ని కోరటంలేదు. అమెరికనులు వివేకవంతమైన ప్రపంచ సహకారాన్ని వాంఛిస్తున్నారు. ప్రత్యేక తత్వాన్నీ గాదు సామ్రాజ్య తత్వాన్నీ గాదు.'

మాంచెస్టరు గార్డియను వ్యాఖ్య

లండను, మార్చి 9:—

మాంచెస్టరు గార్డియన్ పత్రిక హెన్రీ వాలసుగారి వుపన్యాసాన్ని గొప్పగా ప్రశంసిస్తున్నది. ఇంగ్లండులో కంటె నూరు రెట్లు అధికంగా యు. స్టే. లో రష్యా విరుద్ధ భావమూ, ఫాసిస్టు ప్రభుత్వము పట్ల సహనమూ వ్యాపించివున్నదనీ, అందుచేత వాలసుగారి ప్రసంగం చేశానీ, ఈ పత్రిక వ్రాసింది. రష్యా అట్లాంటికు భాగ్యరు సూత్రాలను అంగీకరించిందని చెబుతూ, యు. స్టే. శాసనసభచేసిన దాని కంటె ఇది ఎక్కువే నని మాం. గా. పత్రిక అంటున్నది.

సూరత్‌లో అరెస్టులు

సూరత్, మార్చి 9:—

నగరములో 8 చోట్ల ఊరేగింపులు జరుపయత్నములు జరుగగా వాటి నాయకులను పోలీసులు అరెస్టుచేసిరి. ఈవార్త నగరములో సగం హరతాళము జరిగెను.

గుజరాతు దూదిబ్రోకర్ల సంఘభవనమునకు నిప్పుపెట్టి కొంత నష్టం కలుగజేసిరి.

అనురాగమూర్తి
కుండలముల నిండుదనంతో ఉత్సాహవంతమైన అనురాగ జీవనానికి,
ఆయుర్వేదాశ్రమము మదరాసు
జీవామృతము

BANISH ASTHMA by smoking
GRIMAULT'S CIGARETTES
గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.
SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.
CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

నోటీసు

మద్రాసు కార్పొరేషను

రెడ్‌హిల్సులో నీళ్లను పంపుచేయుటకుగాను, పరఫరాచేయబడుచున్న విద్యుచ్ఛక్తి, ఫర్‌నేస్‌నూనె, బొగ్గు వగైరాలకు, కార్పొరేషనువారు హెచ్చు ఖరీదులు చెల్లించుచున్నందున 1-3-43 వ తేదీన జరిగిన స్థాయిసంఘసమావేశములో (టి. & ఎఫ్.) మద్రాసు సిటీ మునిసిపల్ చట్టములో 169 & 171 సెక్షనులనుసరించి, 1-4-43 వ తేదీ లగాయతు, మీటరుగల ఆవరణలకు ఉచితముగా సప్లయిచేయు నీరుగాక, అదనముగా సప్లయిచేయబడిన నీటికిని, యిప్పుడు నెలవారీ అగ్రిమెంటుప్రకారము చెల్లించు ఆవరణలకును యీ దిగువ వివరించినరీతిగా రేట్లను హెచ్చింప తీర్మానింపబడెను.

మీటర్లుగల ఆవరణలకు, 1943 సం॥ మార్చి నెలాఖరునకు, 1943 సం॥ మార్చినెల వాడుక ఎంతైనది మీటరు చూచినతర్వాతనుంచిన్నీ, నెలవారీ అగ్రిమెంటుప్రకారము చెల్లించు చిన్న వ్యాపారులకు, 1-4-43 వ తేదీ లగాయతున్నూ, యీ క్రొత్త రేట్లు అమలులోకి వచ్చును.

1-4-1943 వ తేదీ లగాయతు అమలుపర్చబడు రేట్ల టారిఫ్.

రెగ్యులేషను II

(ఎ) సాధారణ స్కీములు	1000 గాలన్లకు	రూ. 1-6-0
(బి) రెగ్యులేషను 1 లోని (2) వ క్లాసిఫికేషనులో చేరిన, గరిష్టపరిమాణపు సప్లయి శాంక్షను చేయబడిన భవనములకు.	,, ,,	రూ. 1-6-0
శాంక్షనుచేయబడిన సప్లయికిమించిన మొత్తానికి	,, ,,	రూ. 2-4-0
(సి) రెగ్యులేషను 1 లోని (3) వ క్లాసిఫికేషనులో చేరి, గరిష్టపరిమాణపు సప్లయి శాంక్షను చేయబడిన సంస్థలకు.	,, ,,	రూ. 1-6-0
శాంక్షనుచేయబడిన సప్లయికిమించిన మొత్తానికి	,, ,,	రూ. 2-12-0
(డి) ఇళ్లపనులకు ఉపయోగించు నీటికి	,, ,,	రూ. 1-11-0

రెగ్యులేషను III

మీటర్లు లేకుండా నీళ్లను సప్లయి చేయబడుచున్న సర్వీసులకు టారిఫ్.

ఇప్పుడు అమలులోనున్న రేట్లన్నీ 10% చొప్పున హెచ్చించబడినవి.

రిప్పన్ భవనములు,
మద్రాసు, 8-3-43

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

కావలెను

ఎస్టేటు ప్యాకింగులో గొప్పరకం తేయాకును కొనగోరు టోకు వ్యాపారస్థులు కావలెను. చాలా పరకు సిద్ధముగా నున్నది. గరలు, శాంపిల్సు, టోకు వ్యాపారస్థులకుమాత్రమే పంపబడును. THE BLUE-HILLS TEA CO., Mettupalaiyam, Nilgiris.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

చింతాద్రిపేట, మధ్యాహ్నం భోజన కేంద్రమునకు, శిరుమాణి ఉప్పుడు బియ్యం, యికర సామగ్రులను సరఫరా చేయుటకు, ది 1943 మార్చి 15 వ తేదీ సోమవారం సాయంత్రం గం. 3 లవరకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే ఈ దిగువ నిర్ణయించిన రీతిగా టెండర్లు తీసుకొనబడును.

1. శిరుమాణి ఉప్పుడుబియ్యం సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు.

(ఎ) ది 1-4-1943 తేదీ లగాయతు 6 మాసములవరకు.

(బి) ది 1-4-1943 తేదీ లగాయతు ఒక సంవత్సరము వరకు.

2. వస్తు సామగ్రి సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు.

(ఎ) ది 1-4-1943 వ తేదీ లగాయతు 6 మాసములవరకు.

(బి) ది 1-4-1943 తేదీ లగాయతు ఒక సంవత్సరమువరకు.

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు వగైరాలు, మద్రాసు కార్పొరేషను ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి వద్ద పెట్టు-ఒకటింటికి రు. 3 లు చొ॥ చెల్లించి తీసుకొనవచ్చును. అట్టి ఫారములలో నోటీసులోని షరతులకు అనుకూలముగా నున్న టెండర్లు మాత్రమే అంగీకరింపబడును.

రిప్పన్ బిల్డింగులు, } టి. పుల్లారెడ్డి,
మద్రాసు 5-3-43 } కమీషనరు.

నోటీసులు

ది ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు లిమిటెడ్ పేరను రిజిస్టరు చేయబడిన 100 షేర్ల తాలూకు నంబర్లు 175928/77, 176003/27, 175938/6102 గల సర్టిఫికెట్లు పోయినవి. కాబట్టి, యీ తేదీ లగాయతు ఒక్క నెల దినముల లోపుగా యీ దిగువ సంతకము చేసినవారికి సరియైన ఆక్షేపణ తెలియపర్చుకొననిచో, డూప్లికేటు సర్టిఫికెట్లు జారీచేయబడును.

12, బిల్డింగ్స్, BURN & COMPANY,
కలకత్తా. Managing Agents.
1943 మార్చి 7.

ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్ పేరిట రిజిస్టరు చేయబడిన 20 సాధారణ షేర్ల నెం. 715114/213, 380544/643 గల సర్టిఫికేట్లు పోయినవి కాన యీ తేదీ లగాయతు ఒక నెల రోజుల లోపుగా యీ దిగువ సరితేకము చేసిన వారికి సరియైన ఆక్షేపణ తెలుపుకొనని యెడల డూప్లికేటు సర్టిఫికెట్లు జారీచేయబడును.

12, బిల్డింగ్స్, BURN & COMPANY,
కలకత్తా. Managing Agents.
1943 మార్చి 7.

ఉచితము

నెలకు రు 775 లు సంపాదించుకొనదగిన మీరు నెలకు రు 775 లు సంపాదించుకొనుటకు మా రియల్ ఫ్రెంచినోట్లు ఏజన్సీ తీసుకొనండి. 6 తులాల ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫాన్సీ గాజులు, ఒకజత చెవిపోగులు, క్రొత్తరకం ఉంగరాలు రెండు, శాంపిల్సుతో సంపబడును. ఉచితం: ఆభరణాలపెట్టెలు, ఏజన్సీ షరతులు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

కుష్టు, బొల్లి వగైరా

మేహము చుట్టలు, రక్త, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో., (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

సవాయి మేహం, మేహ పొడలకు

కాలసుగంధితైలం

సవాయిమేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధము. 20 తులా డబ్బి రు 1-8-0. వి. పి. రు 0 7-0.

పి. శి. ఏ. ఆయుర్వేద సమాజం, షెరిదేవి, నెల్లూరు జిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గుణ శు॥ పంచమి
1943 సం॥ మార్చి 11 గురువారం
పం॥ సు ప 12-57 భర ప 12-38 వర్జ్యం రా 1-15 మొ 2-56 కు
శు॥ షష్ఠి మార్చి 12 శుక్రవారం
మ॥ సు ప 13-31 కృ ప 1-49 వర్జ్యం లే 6-57 మొ 7-21

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున శు॥ చవితి
బుధవారము

వాయిదావేయటం మంచిది

గ్రామ పంచాయితీల బిల్లును పరిశీలించుటకు నియమింపబడిన ప్రత్యేక విచారణ సంఘము వారి సిఫార్సులపై చెన్నప్రభుత్వమువారిపుడు ప్రకటించిన నిర్ణయములు, ప్రజల కెంతయు విస్మయము గల్గించును. కాంగ్రెసు మంత్రివర్గ మధికారమున నున్నపుడు, రెవిన్యూ మంత్రి యగు శ్రీ ప్రకాశంపంతులు గారు, ప్రతిగ్రామమునకును పంచాయతీని నెలకొల్పి, స్వపరిపాలితముగ నొనర్చుటకు ప్రయత్నించు చుంటి మనియు, అందు కవసర మగు చట్టము తయారగుచున్న దనియు ప్రకటించియుండిరి. కాని కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామాల నొసగిన పిమ్మట, 1941 సంవత్సరమున అధికారవర్గమువారు ప్రకటించిన గ్రామ పంచాయతీ బిల్లు ప్రజలలో రేకెత్తియున్న ఆశల నేమాత్రమును సంతృప్తి పరుప జాలకపోయెను. శాసన సభలు అభావమున, ప్రభుత్వమువారి బిల్లును పరిశీలించి అవసర మగు సవరణలు సూచించుటకు, ప్రత్యేకముగ నొక విచారణసంఘమును నియమించినపుడు, ముఖ్య మగు మార్పులు కొన్నియైనను జరుగునని ఆశించిరి. ఈసంఘమున సభ్యులుగ నియమింపబడినవా రందరును ఇంచుమించు మితవాదులే గాని, తీవ్రవాదు లెవ్వరును లేరు. మదరాసు ప్రభుత్వపు అడ్వైజరులలో నొకరగు రూథరు ఫర్డుగారి సంఘమున కధ్యక్షతను వహించిరి. అయినను సంఘమువారు సూచించిన ప్రధాన మార్పులలో ఇంచుమించు అన్నియును గూడ ప్రభుత్వమువారిచే నిరాకరింపబడుట, విచిత్రముగ నున్నది.

ప్రభుత్వమువారిపుడు గావించుకొనిన నిర్ణయము ప్రకారము, జిల్లా యందలి పంచాయతీల పరిపాలనయందు కలెక్టరు చాల అధికారములను చలాయించుచుండును. జిల్లా పంచాయతీ ఆఫీసరనియున్నను, అతనికి పరిమితములగు అధికారములను మాత్రమే యొసగుటచే, కలెక్టరు నుండి గాని, పంచాయతీల రిజిస్ట్రారు జెనరలు నుండి గాని ఉత్తరువులు లేకుండ, ఏ మియు చేయజాలడు. పంచాయతీల రిజిస్ట్రారు జనరలు రాష్ట్రాధికారి యైనను, అతని పదవి ప్రస్తుతమున్న లేబరుకమిషనరు పదవి వంటిదగనే యుండునని ప్రభుత్వమువారే ప్రకటించిరి. దీనినిబట్టి లేబరు శాఖ యెంత పనిచేయుచున్నదో ప్రభుత్వమువా రిపుడు క్రొత్తగ నియమింపబోవు గ్రామపంచాయతీల శాఖ గూడ, అంతమాత్రముగనే యుండునని తలచుట తప్పగాదు. కలెక్టరులకి శాఖలో ఎందుకు కార్య ముండవలెనో చెలియరున్నది. ఇంస్పెక్షనందు గ్రామ పరిపాలనా సంఘములపై సదటి జిల్లా కలెక్టరుల కెట్టి అధికారము గానిలేదు. ఈ దేశమున గూడ, సహకారసంస్థలు, కలెక్టరులతో సంబంధములేకుండ, ప్రత్యేకశాఖగ నున్నవి. అంతమాత్రమున ఆతని "జిల్లా ప్రధాన పరిపాలనాధికారి" హోదాకు ఏ మాత్రము భంగము గల్గెననిగాని, జిల్లా పరిపాలనా సౌష్ఠవమునకు లోటు వాటిల్లెననిగాని ఎవరును చెప్పజాలరు. కలెక్టరైనను మానవాతీతమగు శక్తులుగలవాడు గాడు. అందుచే, అన్నిశాఖలకును బాధ్యత వహింపవలెననినచో, అతడే పనిని గూడ సరిగ నిర్వహించుటకు వీలుండదు. అంతియగాక, గ్రామ పంచాయతీలకు, కలెక్టరు క్రింద నుండు శాఖలతోకంటె, పురపాలక సంఘములతోడను, జిల్లా బోర్డులతోడను ఎక్కువసంబంధముండును. కనుక, పరిపాలనా సౌష్ఠవమును మాత్రమే యుద్దేశించుచో, ప్రభుత్వమువారు, గ్రామ పంచాయతీలను, ఇతర స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఒకే శాఖగ నేర్పరచి ఎక్కువ బాధ్యతను వహించగల పెద్ద అధికారి పాలనయం దుంచవచ్చును. అపుడుగాని, ఈ రాష్ట్రమున స్థానిక స్వపరిపాలన త్వరితముగ నభివృద్ధియగుట కవకాశముండదు.

ఈ చట్టముక్రింద నిర్మింపబడు పంచాయతీలయందు, నిజ మగు గ్రామ స్వపరిపాలన యుండు నని గాని, గ్రామాభివృద్ధి కవియెక్కువగ కృషిసలుప గల వని గాని తలంచుటకు గూడ అవకాశము లేదు. విచారణసంఘమువారీ పంచాయతీలలో, యుక్తవయస్సువచ్చిన ప్రతి వ్యక్తికిని వోటింగు అధికార ముండవలె నని సూచించిరి. ప్రభుత్వమువారా సూచనను త్రోసివేసి, మదరాసు శాసనసభ ఎన్నికలలో వోటు చేయుట కధికారము గలవారు మాత్రమే పంచాయతీలకు గూడ వోటరులుగ నుండవలె నని నిర్ణయించిరి. శాసనసభ వోటరుల సంఖ్య, ప్రజలలో నూటికి 10 వంతులకంటె ఎక్కువ యుండదు. అనగా, ప్రభుత్వమువారి సూచన ప్రకారము గ్రామస్థులలో నూటికి 90 మందికి, పంచాయతీ ఎన్నికలతో ప్రమేయ ముండదు. దీనిని గ్రామ స్వపరిపాలన మనుటకంటె హాస్యాస్పదముండునా? ఇదిగాక, పంచాయతీలకు రాష్ట్రాదాయమునుండి నిరాశముల నొసగుటకును, జిల్లా బోర్డుల ఆదాయమున తగినంత భాగమును పంచాయతీలకు మార్చుటకును గూడ ప్రభుత్వమువారు నిరాకరించిరి. దీనికి బదులు, పంచాయితీలలో ఇండ్లపన్నును, బండ్ల పన్నును నిర్బంధముగ నొనర్చిరి. అసలే పన్నులభారముచే క్రుంగిపోవుచున్న పల్లెటూళ్ల ప్రజలీ క్రొత్తపన్నుల నెట్లు భరింపగలరను ప్రశ్నను అధికారులాలోచించిరా? ప్రభుత్వమువారిట్టి చట్టమును తొందరపడి ఇపుడు శాసనముగావించుట కంటె, తిరిగి శాసనసభలు పునరుద్ధరింపబడువరకును ఈ విషయమై చట్టనిర్మాణమును మానివేయుటయుచితము. అందువలన ప్రజలకుగాని ప్రభుత్వమునకు గాని గల్గు నష్టమేదియు నుండదు.

కరాచీ హైకోర్టు బాంబుకేసు తీర్పు

కరాచి, మార్చి 9:— సుస్తరు పోలీసు మోతీ, షిరీ, నందు నుల్లంగి అనువారు ముద్దాయిలైన హైకోర్టు బాంబు కేసులో యీ వారిశిక్షలు రద్దుచేయబడెను. ప్రేలుడు వస్తువులు చెంతయుండిన మోతీ అను ముద్దాయికి 5 రోజుల కఠిన శిక్ష విధింపబడెను. తతిమ ఇద్దరుముద్దాయిలు వదలివేయబడిరి.

రష్యాయుద్ధం:

వ్యాస్తాపతనం సమీపగతము

కాని యూక్రేనులో రష్యనులు వెనుకకు తగ్గుచున్నారు

మాస్కోరంగం

మాస్కో, మార్చి 9:— దక్షిణముగా నిజేవ్కానుండియు, సైరుతిగా ఘుటస్స్కానుండియు రెండు సోవియటుసేనలు వ్యాస్మారిను సమీపించుచున్నవి. అది ఎక్కువకాలము జర్మనుల చేతిలో నిలువనంటు నిశ్చయము. వ్యాస్మా పట్టుపడినచో ఆచ్చటినుండి రైలుమార్గము మీదుగా స్మాలెన్స్కువంకకు సోవియటు పురోగమనము కొనసాగును. వాయవ్యము నుండి ఈశాన్యమువరకు విస్పారి ముందుకు వచ్చుచున్న రషియనుసేనలు వ్యాస్మాను స్వాధీనపరచుకొనుట కష్టముకాదు.

బియలీ ఆక్రమణ ప్రయత్నము

నిజేవ్కాకు 60 మైళ్ల వాయవ్యమున గల బియలీని వశపరచుకొనుట సోవియటు ప్రయత్నము. అందుకుగాను వాటి రెండిటి మధ్యగల రోడుమార్గములను రైలు మార్గములను మొదట తమ ఆధీన మొనరించుకొనుటకు పాటుపడుచున్నారు. బియలీవంకకు ఉత్తరమునుండి మరొక రష్యనుసేన వచ్చుచున్నది.

నీపరునదిని చేరుకొను సన్నాహము

నిజేవ్కానుండి నైరృతిగావచ్చి నీపరు నదీతీరమును చేరుకొనుటకుగాను ఒక సోవియటు సేన బయలుదేరెను.

గొప్ప శత్రు ప్రతిఘటనం నిరుపయోగమైనది

నిజేవ్కా సులభముగా రష్యను హస్తగతము కాలేదు. జర్మను ఫిరంగి లతీవ్రముగా పనిచేసెను. రష్యనులు కట్టణద్వారములవద్ద 300 టాంకులను శత్రువువద్దనుండి లాగికొనిరి. ఇవియన్నియు ఉపయోగింపనగిన స్థితిలో నున్నవి. 300 టాంకులనగా ఒకటాంకు డివిజనుకు సరిపోవును. 3 రోజుల యుద్ధములో శత్రుటాంకుదళము పీచమణచిన తర్వాత నాలుగువైపులనుండియు సోవియటు సేన సులభముగా పట్టణములో జొరబడగలిగెను.

యూక్రేను రంగం

యూక్రేనురంగ దక్షిణ భాగమున క్రాస్నోగ్రాడు, లోజావయా, పావ్లోగ్రాడు, క్రాస్నోర్మీస్కయా, క్రొమటోర్స్కయా, బార్వెంకోవో, స్లావియాన్స్కా, లిసిచాన్స్కాలను సోవియటుసేనలు ఖాళీచేసినట్లు సోవియటు ప్రకటనలోకలదు.

ఖార్కోవు పునరాక్రమణకు జర్మను యత్నము

యూక్రేను ఉత్తరభాగమున ఖార్కోవును తిరిగి రాబట్టుకొను శత్రుప్రయత్నము ఫలవంతమగుటలేదు. ఖార్కోవుకు దక్షిణమునను నైరుతిగానను, పడమరగాను పోరు జర్మనులు చాలమంది మరణించుచున్నారు. వారి టాంకులనేకము శిథిలమగుచున్నవి.

కుర్స్కు-కీవు మార్గమునలాగోవు నుండి పడమరగా ఒక సోవియటు సేన ముందుకు పోయెను.

వాతావరణ స్థితి

దక్షిణ రషియాలో మంచుగడ్డ లింకను కరిగి నేల ఇంకను నీటితో నిండిపోవు సూచనలు కనుపించుచున్నవి.

మాస్కోరంగమున వ్యాస్మాకలూగారైలు మార్గమున టింకిలోయాకు, లెనిన్‌గ్రాడురంగమున ఇల్మెన్ సరస్సుకు పడమర స్టారోరాము షెవో, నోవోరాము షెవోలను రషియనుల చేతి క్రిందకు వచ్చినట్లు చివ్వరకు వెలువడిన రషియను ప్రకటనలో నున్నది.

అహమదాబాదులో 2 సార్లు పోలీసుకాల్పులు

అహమదాబాదు, మార్చి 9:— పోలీసులు యీ దినం అహ్మదాబాదులో రెండుచోట్ల తుపాకులు ప్రేల్చిరి. దాని మూలమున ఒకడు చనిపోయెను, మరొకనికి గాయాలు కలిగెను. బొంబాయి మాజీమంత్రి శ్రీ॥ శేఠ్ సర్ రుస్తుంబకీలుగారి కుమారుడు శ్రీ పి. వకీలుగారొక స్థలమున 100 బాలికలతో ఊరేగింపు జరిపెను. పోలీసు లపుడు లాఠీఛార్జీ చేసిరి. తరువాత పోలీసులపై రాళ్లు రువ్వబడినందున పోలీసులు తుపాకులు ప్రేల్చిరి. మరొకచోట కూడా యిదే రీతిగా అల్లరి జరిగినపుడు పోలీసులు తుపాకులు ప్రేల్చిరి. ఒకడు చనిపోయెను. అరవురు బాలికలతో సహా 14 మందిని పోలీసులు అరెస్టు చేసిరి.

ఢిల్లీలో యిల్లు సోదా

నిన్న ఢిల్లీపురివద్ద పోలీసులొక యిల్లును సోదాచేసి ఒక తుపాకీ ఒక పిస్తోలు ఒక పెద్దకత్తిని పట్టుకొనిరి. అపుడక్కడ నుండిన ఒకమనిషిని పోలీసులు అరెస్టుచేసిరి.

ట్యునీసియా:

జర్మను తిరోగమనము

మారెత్‌కోటలకు తూర్పున యుద్ధఫలితము

లండను, మార్చి 9:— మారెత్‌కోటలను రక్షించుకొనుటకు జర్మనులును వాటిని స్వాధీనపరచుకొనుటకు అష్టమ బ్రిటిషు సైన్యమును కోటలపంక్తికి తూర్పున జరుపుచున్న పోరులో ఇంతవరకు గెలుపు బ్రిటిషువారిదే. అష్టమ బ్రిటిషు సైన్యమును ఫీలైనంతత్వరగా ఓడించు సంకల్పముతో కోటలనుండి బయలుదేరి దాడి పెడలిన జర్మనుసేన మెడిసెనుకు వాయవ్యమున సమీపమునగల ఆ బ్రిటిషు సైన్యభాగములో జొరబడుటకు మరల మాడవసారి ప్రయత్నముచేసెను. టాంకులను విశేషముగా ఉపయోగించి మొదట కొలదిదూరము ముందుకు చొచ్చుకొని పోగలిగెను. కాని బ్రిటిషువారు 30 శత్రుటాంకులను అతి శీఘ్రకాలములో నాశనము చేసినతర్వాత టాంకు నష్టమునకు వెఱచి శత్రుసేన పరువుపెట్టెను. ఈ యుద్ధములో ఉభయుల ఫిరంగులు అతి తీక్ష్ణముగా పనిచేసినవి. ఉభయపక్షముల సైనికులు ఆరితేరినవారు అనుభవశాలులు కాని సామాన్యులుకారు.

రామెలంగారికి లెగువ చచ్చినది

ఇచ్చట శత్రుసేనానిగానున్న రామెలు పూర్వపు మనిషికాడు. ఇదివరకు విజయమును సాధించుటకుగాను ఎంత నష్టమునకైనను సంసిద్ధుడై టాంకు శకట పరంపరలను యుద్ధరంగమునకు పంపెడివాడు. ఇప్పుడు 30 టాంకులు నష్టముకాగానే దినులపడి హులూఫ్‌వద్ద టేగియర్ కనుమ వరకు వెనుకకుతగ్గెను. ఈ యుద్ధము చూచువారికి భయము కొలుపుచుండెను. చీకటి పడినను ఫిరంగుల ధ్వని యేమాత్రమును తగ్గలేదు. ఫిరంగిగుండ్ల ప్రేలుడు కాంతులు ఆకసమును వెలిగించుచుండెను. తునిగిపడిన జర్మను శకటములు మండుచున్న జర్మను టాంకులు భూమిని కప్పివేసెను.

శనివారంనాటి యుద్ధములో ధ్వంసమైన జర్మనుటాంకులు 50 అని ఇప్పుడు లెక్కతేలినది.

సుశిక్షితులను జర్మను సైనికులను ఈరీతిగా బ్రిటిషువారు నిలువరింపగలుగుట చెప్పకొనదగిన సంగతి.

త్వరలో యుద్ధము ముదురును

మారెత్‌కోటలవద్ద బ్రిటిషువిమాన విజృంభణము చాలా ఎక్కువగానున్నది. ఇచ్చట జర్మను విమానబలము తప్పనిసరి పాటు. త్వరలో ఇచ్చట బహ్మాండమగు విమానయుద్ధములు తప్పవు ఇరుకైన కొండలో యలలో కోటల నద్దనున్న టాంకు సమూహములు ఇటు అటు త్వరితత్వరగా తప్పించుకొని పారిపోవుట కష్టము గనుక బ్రిటిషు బాంబులకు సులభముగా గురియగుచున్నవి. ఉభయ సైన్యములు పెద్దయెత్తున తలపడుటకు ఇప్పటి బ్రిటిషువిమాన సంరంభము ఉపక్రమణికయని చాలామంది అభిప్రాయ పడుచున్నారు. ఇచ్చట ఘోరయుద్ధము జరుగనున్నదో జూలు వచ్చుచున్నవి.

ఇప్పుడు యుద్ధము జరిగినచోటు సుమారు వెయ్యిగజముల మేరగల ఎత్తైన ప్రదేశమని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వివరణములో కలదు.

మారెత్‌కోటలకు పడమర

మారెత్‌కోటలకొంకకు జరుగుచున్న యుద్ధముతోపాటు, దక్షిణ ట్యూనీసియాలో మారెత్ కోటలకు పడమరగూడ పోరాటము తీవ్రముగా కొనసాగెను. ఇచ్చట సాపెల్ జెరెడ్ పరస్సుయొక్క వాయవ్య తీరమున నెట్టామ పట్టుకొన్న ఫ్రెంచిసేన టోజూరును కూడ పట్టుకొనినట్లు ఫ్రెంచి ప్రకటన తెలుపుచున్నది. ఈ వాయవ్యతీరము యావత్తు జర్మనుల పట్టునుండి తప్పిపోయిన దని చెప్పవచ్చును.

ఉత్తరట్యూనీసియా

మారెత్‌కోటలకు పడమరను ట్యూనీసియా మధ్యభాగమునను ఉత్తరట్యూనీసియాలోను పోరుచున్నది ప్రథమ బ్రిటిషుసైన్యము. దీనికి ఫ్రెంచి అమెరికను సేనలతోడ్పాటుకలదు. ఉత్తర ట్యూనీసియాలో పరట్ అగ్రమునకు పడమర శత్రువు బ్రిటిషు బలమును ఎదరించలేక ప్రస్తుత మచ్చట సంరంభము చాలించెను. పెజ్జెనేనకు 7 మైళ్ళ పడమరగాగల టిమరావద్ద శత్రుసేన తరిమివేయబడినది.

విమానదాడులు

బ్రిటిషువిమానములు సిసిలీలో పాలెర్మోపై దాడిగావించెను. లిబియాలో త్రిపోలీపైకి వచ్చిన శత్రువిమానములలో ఒకదానిని పడగొట్టెను. ట్యూనిసుకు ఈశాన్యమున బాన్ అగ్రమువద్ద 10 జర్మను విమానములను అమెరికను ఆకాశదుర్గవిమానములు మట్టిపెట్టినవి.

మదరాసుకు గోదుమపిండి రవానా

కరాచి, మార్చి 9:— కరాచినుండి మదరాసుకు 500 మణుగుల గోదుమపిండి స్టీమరులో పంపబడెను. ఇక కొద్ది రోజులలో మళ్లీ 500 మణుగులు పంపబడును.

గవర్నరుచర్యలను విమర్శించుట నేరము కాదు

—(:)—

'జన్మభూమి' ధరావతు అప్పీలు కేసులో బొంబాయి న్యాయమూర్తుల తీర్పు

బొంబాయి, మార్చి 9:— బొంబాయిలో జన్మభూమి ముద్రాశాల పేరు అమృతలాలు ప్రభాశంకర పత్తాగారిపరకే 3000 రూపాయలు ధరావతు చెల్లించిరి. బొంబాయి దొరతనమువా రిటివల 1931 యిండియను ప్రెసు ఎమర్జన్సీ చట్టము ప్రకారము యీ మూడు వేల రూపాయలను స్వాధీనపరచుకొనిరి. మరల 3000 రూపాయలు ధరావతుకట్టవలెనని వుత్తరువు చేసిరి.

ఈ వుత్తరువు సరియైనది కాదు గనుక దీనిని రద్దుచేయవలెనని కోరుచు పత్తాగారు బొంబాయి హైకోర్టులో పిటిషను పెట్టిరి. ప్రధాన న్యాయమూర్తి సర్ జాన్ బ్యూమాంటుగారును, న్యాయమూర్తి, ఎం. సి. చగ్లా, న్యాయమూర్తి పెట్టను గార్లును ఫుల్‌బెంచిగా దీర్పుడి యీపిటిషనునుగురించి విచారణచేసిరి.

జన్మభూమి అనే దినపత్రిక గుజరాతీ భాషలో వెలువడుచున్నది. బెంగాలు మంత్రులలో నొకరుగానున్న డా॥ శ్యాము ప్రసాదముఖర్జీగారు మంత్రిపదవికి రాజీనామానిచ్చుచు గవర్నరుకు వ్రాసిన వుత్తరములోని అంశములు 1942 నవంబరునెలలో జన్మభూమిపత్రికలో ఒక సంచికలో ప్రకటించబడెను. దీనికొరకే బొంబాయి దొరతనమువారు పైన తెలుపబడిన రీతిగా ఒక వుత్తరవును కీపరు పత్తాగారికి పంపిరి.

నేరస్వరూపం

"ముఖర్జీగారి లేఖలోని విషయములను జన్మభూమి పత్రికలో ప్రకటించుటవలన ప్రభుత్వమునైని ప్రజలకు ద్వేషము, ఆందోళనము, భయము మొదలైనవి కలుగుట కవకాశమున్నది. అందువలన దేశరక్షణకార్యములకు నష్టము కలుగును." అని ప్రభుత్వ న్యాయవాది వాదించెను.

న్యాయమూర్తుల నిర్ణయం

న్యాయమూర్తులు తీర్పులో నిటులవ్రాసిరి. "బొంబాయి దొరతనమువారి ఉత్తరువు న్యాయవిరుద్ధమైనది. గనుక మేము దానిని రద్దుచేయుచున్నాము. ముఖర్జీగారు బెంగాలు గవర్నరుకుపంపిన రాజీనామా వుత్తరములో బెంగాలు గవర్నరు మంత్రులకు బాధ్యుడు కాడనియు బెంగాలు గవర్నరు అనుసరించుచున్న పద్ధతి సంతృప్తికరముగా నుండలేదనియు గవర్నరు మంత్రులతో నాలోచించుట లేదనియు మంత్రులు చెప్పిన సలహాప్రకారము గవర్నరు పనిచేయుటలేదనియు తెలిపిరి.

బెంగాలు గవర్నరు అవలంబించుచున్న పద్ధతికి ముఖర్జీగారు యీ లేఖలో అసమ్మతిని తెలిపిరి. ఈ లేఖలోని అంశములను జన్మభూమి పత్రికలో ప్రకటించుటవలన బొంబాయి రాష్ట్రములోని ప్రజలకు ఆందోళనము కలుగునను కెట్టి ఆధారమునులేదు. ముఖర్జీగారి ఆక్షేపణలు శిక్షార్హము లైనవిగా నుండలేదు. అని సక్రమమైనవిగానే వున్నవి గనుక జన్మభూమిపత్రిక చందాదారులు బెంగాలులోకూడా వున్నారని అనుకొనినను యీ లేఖలోని విషయములను యీ పత్రికలో ప్రకటించుట నేరము కాజాలదు."

ఈ ఆపీలులో పత్తాగారిపక్షమున ఎం. సి. సెతల్వాడుగారును ప్రభుత్వము పక్షమున అడ్వొకేటు జనరలు ఎన్. పి. ఇంజనీరుగారును వాదించిరి.

బ్రిటిష్‌పత్రికల వ్యాఖ్యలు

లండన్, మార్చి 10:— మిత్రరాజ్యాల ఐకమత్యాన్ని గురించి బ్రిటిషుపత్రికలు నేడనేకంగా వ్యాఖ్యలు వెల్లడించినవి:— రష్యాకు విరుద్ధమైన విధానంతోనూ, ఐరోపా వ్యవహారాల్లో రష్యాను మినహాయించిన్నీ, యూరపు ఖండంలోని చిన్న చిన్న రాజ్యాల సహాయంతో, యూరపులో శాంతిభద్రతలను సంరక్షించగలమని బ్రిటను, యునైటెడు స్టేట్సు ప్రభుత్వాలు భావించడం వున్మాదం తప్ప వేరుకాదు" అని లండన్ టైమ్సు రాసింది.

"మిత్రరాజ్యాలలో ఒకరి నొకరు విమర్శించుకోటమూ, విమర్శలు విరోధంలోకి దిగటమూ, ఈ పరిస్థితిని అరికట్టేందుకుగాను ఒక సుప్రీం మిత్రరాజ్య సంఘం ఏర్పాటు చేయవలసినది గా" డెయిలీ మెయిలు సూచించింది.

సి. ఆర్. బొంబాయి చేరారు

బొంబాయి, మార్చి 10:— శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు మద్రాసు ఎక్స్‌ప్రెసులో బొంబాయి చేరారు. కె. యం. మున్షీ, దేవదాసుగాంధీగార్లు ఇంకా చాలామంది స్నేహితులు వారిని స్టేషనులో కలుసుకున్నారు.

విలియం ఫిలిప్సుగారిని శ్రీ రాజగోపాలాచారిగారు నేటి సాయంత్రం కలిసి మాట్లాడుదురని తెలుస్తుంది.

శ్రీ సావర్కారుగారు ఫిలిప్సుగారిని ఈ విషయం గూర్చి మాట్లాడారు.

రుక్మిణీదేవి భరతనాట్యం

అడయారు బయలుప్రదర్శనశాలలో 14-3-43 ఆదివారం సాయంత్రం 7 గంటలకు రేట్లు:— ప్రేక్షకులకు రూ. 10/- రిజర్వుడు, రూ. 5/- రిజర్వుచేయనిది, రూ. 3/-, 2/-, 1/- రిజర్వేషనులకు, కళాక్షేత్ర, అడయారు.

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

కావలెను

తెలుగు ఫిలిముల్లో నటించటానికి, ఉత్సాహవంతులగు యువతీ యువకులు, అన్నివయస్సులలోను కావలెను. ఉన్నతావకాశం. ఫోటోలతో 4 అ. స్టాంపు పంపండి. రూపవాణిఆఫీస్, 12 ప్రాబ్రిన్‌జోఖిపిడి, మద్రాసు.

ప్రకటన

స్టేజి హక్కులు

శ్రీ కురుకూరి సుబ్బారావు అండ్ సన్ వారికి చెందియున్న తెలుగునాటకముల నన్నిటియొక్క స్టేజిరైట్సును; వారిచే శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులుగారి నుండి పొందబడి వారు ట్రాన్స్ఫరు చేయబడిన 'చిత్రనళీయం' 'సారంగధర' వగైరా నాటకములయొక్క స్టేజిరైట్సును; పండిత కే. సుబ్రహ్మణ్యశాస్త్రి అండ్ సన్సు వారి 'కృష్ణలీల' 'భక్తకుచేల' 'లవ-కుశ' వగైరా నాటకముల యొక్కయు శ్రీ కే. బాలసరస్వతిగారి 'భక్తతుకారాం' నాటకములయొక్క స్టేజిరైట్సును 15-2-44 నుండి 14-2-44 వరకు నేను పొందియున్నానుగాన నా వ్రాతామూలకమైన అనుమతి లేనిది ఎవ్వరును ఎచ్చటను ఆయా నాటకములను ప్రదర్శింపరాదని యిందుమూలముగ తెలియజేయడమైనది.

అట్లూరి కోటయ్యచౌదరి,
నుడివాడ (కృష్ణా)

ది బర్మా ఆయిల్ సబ్సిడియరీ ప్రావిడెంట్ ఫండ్ (బర్మా)
ది బర్మా ఆయిల్ అణా ఫండ్ (బర్మా).

ఈ పై నిధులతాలూకు (ఫండ్సు) సభ్యులు, యీదిగువ వివరములు తెలియజేస్తూ వారి కంపెనీ రిజిస్ట్రేషన్ కార్డు (ఫోటోపాస్) తమవద్ద వున్నయెడల ప్రావిడెంటు ఫండ్ పాస్‌పుస్తకాలు కవరులో వుంచి కవరు, పైభాగంలో "ప్రావిడెంట్ ఫండ్" అని సూచిస్తూ, రిజిస్టర్డు పోస్టుద్వారా చీఫ్ అకౌంటెంట్, ది బర్మాఆయిల్ కో., (ఇండియా సేలింగ్) లిమిటెడ్, పోస్టు బాక్సు నెంబరు 2089, నెం. 3. డల్‌హౌసీ స్క్వేర్, కలకత్తా విలాసానికి వెంటనే వ్రాయాలి.

1. పూర్తిపేరు.
2. తండ్రిపేరు.
3. పూర్తి చిరునామా.
4. బర్మాలో పనిచేసిన తావు.
5. బర్మాలో అనుసరించిన వృత్తి.
6. ఫోటోపాస్ నెంబరు.
7. టోకెన్ నెంబరు లేక మార్కు నెంబరు.
8. ప్రావిడెంట్ ఫండ్ నెంబరు.
9. ఫండ్‌లో అంచనావేయబడిన మొత్తము.
10. 1942 జనవరి, ఫిబ్రవరి మాసములలో ఫండుకు చేర్చబడిన మొత్తము.
11. (a) క్లాజ్ 10 ని అనుసరించి యింకా చెల్లింపబడకుండా వున్న అడ్వాన్సు మొత్తము.
(b) అడ్వాన్సు అందుకొనిన తేదీ.
(c) ఆదిలో పొందిన మొత్తము.
(d) 1942 జనవరి, ఫిబ్రవరి మాసములలో తిరిగి చెల్లించి వేయబడిన మొత్తము.

సభ్యుడు తన యెడమచేతి బొటనవ్రేలి యొక్క స్పష్టమైన ముద్రను దరఖాస్తుతో కూడా పంపించాలి.

ఈ వివరములు అందినవెంటనే యెంత శీఘ్రంగా వీలైతే అంత శీఘ్రంగా మొత్తములోని కొంతభాగం చెల్లింపబడుతుంది. ఐతే సభ్యులసంఖ్య చాలా యెక్కువగా వుండుటవల్ల అందరికీ ముట్టజెప్పడానికి రెండు మూడు నెలలు పట్టవచ్చును. ఈలోగా మా వ్యవహారం తీయమానం యెప్పుడు అవుతుంది అంటూ వుత్తరాలు వ్రాస్తే, ట్రస్టీలు వాటికి సమాధానం యీయజాలరు.

ఎవరైనా సభ్యులు వ

ఉ చి త ము

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

సౌగ్గైన యువతీమణుల ఫోటోలు మంచిపోజులలో దొరకును. అ. 5/-ఇ పోస్టు బిళ్లలు పంపిన ఉచిత కాటలాగుతో, కాంపిల్సు పంపబడును. 6(2 80)

EAST & WEST TRADING Co.
P. B. No. 282 (A. P.) Lahore.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

ఔషధములు ఏళ్ళ ప్రశస్తమైనవి! 22 సంవత్సరముల ఆనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకని పెట్టి, పనకు పలరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

అమృత తుల్యమగు

ఎ. పి. యాకుటి



నవయౌవనం, దేదీప్యమానపటుత్వించేహార్పు దివ్యౌషధం. రక్తమును పరిశుద్ధపరచును. ధాతుపుష్టికలిగించును. క్షీణించిన నరములకు పటుత్వమును చేకూర్చును, వివాహితులకు సంతృప్తి, ఆనందము కలుగజేయు శక్తి వర్ధకము.

వెల సీసా. రు. 10/-

మదనమంజరి ఫార్మసీ, 184 వైన్సులు రోడు, మద్రాసు.
బెజవాడ:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, కొత్తపేట రోడ్.
రాజమండ్రి:—ఈశ్వరదాస్ అండ్ కంపెనీ మెయిన్ రోడ్డు.
పాలకొల్లు:—దాంజే బ్రదర్సు కంపెనీ.
కర్నూలు:—కే యస్. కోసిగి అండు సన్స్

బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితం)

పూరి, సఖీగోపాల్, భువనేశ్వర్‌లలో డోల్ జాతర.

ముఖ్యదినము-1943 సం॥ మార్చి 21-వ తేదీ

ప్రస్తుత యుద్ధపరిస్థితులవలనను, రైళ్ల సర్వీసు తగ్గింపబడినందువలనను పూరి, సఖీగోపాల్, భువనేశ్వర్‌లలో, 1943 సం॥ మార్చి 16-వ తేదీ లగాయతు 26-వ తేదీ వరకు జరుగనున్న డోల్ జాతర పండుగకు పోవు యాత్రికులకు, బి. ఎన్. రైల్వేవారు రైళ్లవివరములను ఏర్పరుపజాలరు మామూలుగా రైళ్లలోనుండు స్థలమునకు సరిపోయిన టికెట్లను జారీచేసినతర్వాత బుక్కింగు నిలిపివేయబడును. కాబట్టి తమ మంచికొరకే యెవ్వరూ పూరి సఖీగోపాల్, భువనేశ్వర్‌లకు ప్రయాణంచేయయత్నించవద్దని యిందుమూలముగా ప్రజలకు హెచ్చరించడమైనది.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

లోటస్

చిరకాలపు గనోరియాను కూడ రూపుమాపుటలో అద్వితీయమైనది

ఇంజెక్షనులో అంతట్లను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, యోగ్యతాపత్రములు బడసినది. ఆహారనిర్బంధన లేమియు లేవు. వెల ఒక్క బుడ్డి రు. 6 పోస్టేజి వేరు. 6 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Candhi Square, Lahore.

విలాసవటి (నిగ్రహశక్తి)

స్త్రీదాష్యంవల్లగాని, దురలవాట్లవల్లగాని, యింకేకారణమువల్లగాని నిగ్రహశక్తిని గోల్పోయినవారికిది వరప్రసాదము. 20 మాత్రల డబ్బీ రూ. 1—8—0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ.
ఎం. వెంకటనారాయణ, గడియారంరిపేరరు, కాకినాడ.

బొంబాయి

మార్కెట్లు తెరువబడినవి. ప్రత్తి, వెండిబంగారము, అపరాలు, నూలుయొక్క రెడీ, ఫార్వర్డు వ్యాపారాలకు మాకు పంపవచ్చును. నిర్దుష్టమయినలావాదేవీలకు, మీ డబ్బు భద్రతకు, ఈ దినపు పండ్లలో మా సభ్యత్వమే గ్యారంటీగా నుండగలదు. మరకులకు, మార్కెట్టు రిపోర్టు శాంపిలు కాపీకై వ్రాసుకొనుడు.

R. BANKEYLAL & Co.,
37, Marwari Bazar, BOMBAY.

ఈ కంపెనీలలో మేము సభ్యులము:—
ది ఈస్టిండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్.
ది మార్వాడి చేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.
ది బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజి లిమిటెడ్.
ది బొంబాయి గైనా అండ్ సీడ్ అసోసియేషన్ లిమిటెడ్.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

శ్రేష్ఠమైన వజ్రములు



స్వచ్ఛమైన వెండి సామానులు

పసుమర్తి కన్నయ్యశెట్టి & సన్

218 చైనా బజారు రోడ్, మద్రాసు.



పశుపోషణ

(:)

ప్రభుత్వ సహాయము అల్పంగవుంది

ఆంధ్రరాష్ట్ర పశుప్రదర్శనములో అధ్యక్షుని ప్రసంగము

తెనాలి, మార్చి 8:—

గుంటూరు జిల్లా తెనాలితాలూకా చుండూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంలో శ్రీ బాల కోటేశ్వరస్వామి సన్నిధిని ఆంధ్రరాష్ట్ర ప్రథమ పశు ప్రదర్శనము యీ నెల 4, 5, 6 తేదీలలో అభినవ సహదేవ డా॥ యెజంళ్ల శ్రీరాములు చౌదరిగారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది.

నేలకొలది రైతులు మంచి ఎద్దులు గిత్తలు గుర్రములు ప్రదర్శనములో పాల్గొనినవి బండలాగుట, ఇసుక పట్టు, బండిలాగుట, అందచందములు నడకలు వగైరాలకు బహుమతులు లాంగబడెను.

6 వ తేదిన శ్రీ యెజంళ్ల శ్రీరాములు చౌదరిగారి అధ్యక్షతను మహాసభ ప్రారంభమైనది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గాదె నాగభూషణ రెడ్డిగారు అధ్యక్షులకు సబహూకరణాధ్యక్షులు శ్రీ డిప్యూటి కలెక్టరు శ్రీ పి. శివశంకరపిల్లెగారికి స్వాగత పత్రము సమర్పించిరి.

అధ్యక్షప్రసంగం

తరువాత అధ్యక్షులు ఈ క్రిందివిధమున ఉపన్యాసము నొసగిరి.

రైతు సంపదకు పశు సంపదయే మూలధనము. పశుసంపదలేని రైతు సంసారము ధాన్యములేని కొట్టము వంటిది. అందులో ముఖ్యముగా మన దేశమువంటి వ్యవసాయిక దేశంలో పశుసంపదయే భాగ్య సంపదకు ఆయువుపట్టు.

పశుసంఖ్య-ప్రభుత్వ సహాయం

1940-41 సంవత్సరం, ప్రభుత్వం పశుప్రదర్శనములకు గాను ఆయా రాష్ట్రములలో ఈ క్రిందివిధముగా ఖర్చుపెట్టినది:—

1	మద్రాసు	రు. 500
2	బొంబాయి	రు. 5,474-10-4
3	బెంగాల్	రు. 8,450
4	మధ్యపరగణాలు	రు. 5,048-3-3
5	పంజాబ్	రు. 1,59,015
6	బీహార్	రు. 400
7	అస్సాం	స్వల్పం
8	సరిహద్దురాష్ట్రం	రు. 3,000
9	సింధు	రు. 2,830
10	ఒరిస్సా	రు. 3,300

ప్రభుత్వము ఈ విధముగా రైతుకి తోడ్పడు చున్నది. కాని ఈ సహాయము చాలదు. ప్రపంచమందున్న పశుసంఖ్యతో, మన దేశంలోని పశుసంఖ్యని పోల్చిచూస్తే ఈ విషయం బోధపడుతుంది.—

ప్రపంచం మొత్తంమీదవున్న పశువుల సంఖ్య 69 కోట్లు-ఒక్క భారతదేశంలోని పశువుల సంఖ్య 22 కోట్లు. అందులో మద్రాసు రాజధానిలోని సంఖ్య 7½ కోట్లు.

ఈ సంఖ్యనుబట్టిచూచిన ప్రభుత్వము మద్రాసు రాజధానికి పశుపోషణార్థం ఖర్చుపెట్టవలసినంత ఖర్చుపెట్టటం లేదనే భావించవలసి వొస్తుంది. ఇందుకు మన అశ్రద్ధకూడా ఒక కారణం. మనం ప్రభుత్వానికి మన కష్టనిష్ఠురాల తెలియజెయ్యాలి. వారి సహాయాన్ని తెచ్చుకోవాలి. మన స్వయం కృషి మీద ఆధారపడి ప్రయత్నిస్తే, ప్రభుత్వం తప్పక సహాయం చేసితీరుతుంది.

పంజాబు ఆదర్శం

మన దేశంలో, పంజాబు రాష్ట్రంలో ప్రభుత్వం పశుప్రదర్శనాలకు ఎక్కువడబ్బు ఇచ్చింది. ఈ విషయంలో పంజాబు రాష్ట్రంలో ఎక్కువ కృషి జరిగింది. ఫిర్కా ఫిర్కాకీ పశుప్రదర్శనాలు ద్విజయంగా జరిగినై. ఊరూరా సంతలు జరిగినై. ప్రతి రైతూ నడుంకట్టి అమితోత్సాహంతో ఈ ఉత్సవాల్లో పాల్గొని మరొకసారి పల్లెటూళ్లని నిత్యకల్యాణం, పచ్చతోరణంగా చేశాడు.

మనంకూడా పంజాబురాష్ట్రాన్ని ఆదర్శంగా పెట్టుకొని, మిక్కిలి పట్టుదలతో కృషిచేసి ప్రదర్శనాలు జరిపి, అవకాశమున్నంతవరకు ప్రభుత్వసహాయం తీసుకోవాలని నా అభిమతం. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేకపోతే ఇక మనవల్ల ఏమవుతుంది?

పశుచికిత్స

మనదేశంలో పశుచికిత్సకూడా పెనకపడేవుందని చెప్పాలి. మన పత్రికాయిగారిచ్చిన లెక్కల ప్రకారం మన దేశంలో 20 వేల పశువున్న ప్రదేశమున కొక పశువైద్యుడు అవసరం. అంటే మద్రాసు రాజధానిలో మొత్తం 3660 మంది డాక్టర్లు వుంటేగాని పశుసంతతి బాగుపడదన్నమాట!

ఇందుకుగాను ఇప్పుడు మనరాజధానిలో ఎంతమంది డాక్టర్లున్నారో మీకు తెలుసా? నాలా తక్కువ. గవర్నమెంటుఆస్పత్రులు-117. సంచారవైద్యులు-145.

ఈ తక్కువ మొత్తంతో పశుచికిత్స నిరవధిగా జరగాలంటే ఎలా జరుగుతుంది? పశువులను ఆరోగ్యవంతంగా ఉంచాలంటే ఎలా వుంచగలం?

దేశోద్ధారక నాగేశ్వర పశుప్రదర్శనము

ఆహ్వాన సంఘ నిర్మాణము

తెనాలి, మార్చి 8:—

7-3.43 తేదీన తెనాలి కో-ఆపరేటివ్ సొసైటి కార్యాలయంలో శ్రీ వడ్లమూడి కోటయ్యచౌదరి బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతను శ్రీ దేశోద్ధారక నాగేశ్వర పశుప్రదర్శనము శ్రీరామనవమి వుత్సవసందర్భంలో జరుపుటకుగాను ఈ క్రిందివారు ఆహ్వానసంఘ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు ఆలపాటి వెంకటరామయ్య, ఉపాధ్యక్షులు శ్రీ వాశిరెడ్డి శివలింగప్రసాదు ప్రధాన కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటరావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ రావి చినమ్మయ్య, యీదర సుబ్బయ్య, నలజాల సుబ్బారావు, కోశాధికారి శ్రీ వేజండ్ల రాఘవయ్యగార్లు. కార్యవర్గసభ్యులు శ్రీ నీలం రాఘవయ్యనాయుడు, శ్రీ బొంతు బసిరెడ్డి, శ్రీ కోగంటి తాతయ్య, శ్రీ నన్నపనేని సీతారామయ్య, శ్రీ వడ్లమూడి కోటయ్యచౌదరి, శ్రీ నన్నపనేని సూరయ్య, శ్రీ కడియాల సాంబశివరావుగార్లు.

డెలిగేట్లు

ఆంధ్రదేశములో జరుగు పశుప్రదర్శనముల తరపున డెలిగేట్లను యీ ప్రదర్శనమునకు ఆహ్వానించుటకును, ఈ ప్రదర్శనము నుండి ఇతర ప్రదర్శనములకు డెలిగేట్లను పంపుటకును తీర్మానించిరి.

బెజవాడలో జరుగు ప్రభుత్వంవారి పశుప్రదర్శనమునకు తెనాలి దేశోద్ధారక నాగేశ్వర ప్రదర్శనమునుండి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, శ్రీ నన్నపనేని వెంకటరావు శ్రీ వేజండ్ల రాఘవయ్యగార్లును, డెలిగేట్లుగా పంపుటకు తీర్మానించిరి. (స్వ. వి.)

ఈపరి స్థితి గ్రహించే మేము వివిధ ప్రాంతాలలో కళాశాలలనూ, చికిత్సాలయములనూ స్థాపించి కృషి చేస్తున్నాము. అచిరకాలంలోనే మా కృషి ఫలిస్తుందని రైతులు చూపే ఉత్సాహంవల్ల మాకువిశ్వాసం కలుగుతూవుంది. కొద్దికాలంలోనే ప్రతి పల్లెటూళ్లో ఒక ఆయుర్వేద పశువైద్యుణ్ణి తయారుచెయ్యవలెనని మా సంకల్పం-చెయ్యగలమని మా విశ్వాసం.

పశుప్రదర్శనములు

పశుప్రదర్శనాలంటే రైతు బాగా అర్థం చేసుకోవాలి. పశువులను, ప్రదర్శనములు మూడు మాసములున్నదనగా మినపపిండి, పాలు, కోడిమాంసము నల్లమందు, శెనగపిండి, జొన్నకూడు, పరిఅన్నము మొదలయిన కృత్రిమ ఆహారములు పెట్టి బలిపించి తీసుకొని రాగూడదు. మామూలుపని చేయించుచు కృత్రిమ ఆహారముల సహాయములేకుండా జయముపొందిన పశువులకాపే 'పెద్దకాపు' అని పిలువబడును.

పశువులను సరిగ్గా మేపక, ప్రదర్శనములకు తీసుకొనివచ్చి అని మొయ్యలేని బరువునుపేసి యమకలు విరుసనట్లు కొట్టుట దుర్మార్గము. హృదయముగల రైతు, పశువులలో పుట్టి పెరిగిన పెద్దకాపు, చెయ్యవలసినపని కాదు. ఈ విషయం రైతులు ముఖ్యముగా గమనించాలి.

అంటువ్యాధులుగల పశువులను- మిగిలిన లక్షణము లెట్లున్నను- ప్రదర్శనములకు రానీయగూడదు. అట్లు రానిచ్చినచో ఆ అంటువ్యాధి మిగిలిన పశువులకుకూడ సోకి హఠాత్తుగా వ్యాపించి సర్వనాశనము చేయగలదు. ఇట్టి ప్రదర్శనశాలలలో తప్పక ఒక పశు చికిత్సాలయమును ఏర్పాటు చేయవలెను. ఈ చికిత్సాలయము పశువుల కేవిధమైన ప్రమాదము జరిగినను ఉపకారిగ నుండును.

పరీక్షకులు

ప్రదర్శనాలలో, సుళ్లలోను, లక్షణములలోను, రంగులలోను అనుభవమున్నవారినే పరీక్షకులుగా నియమింపవలెను. మొగమోటపడిగాని, స్వలాభము చూచుకొనిగాని, పరీక్షకుల నిర్ణయింపవలదని నా మనవి. మనం ఎంతజాగ్రత్తగావున్నా బహుమతులు ఇవ్వటంలో కొందరు నిరుత్సాహపడేమాటనిజమే? కాని మనం న్యాయసమ్మతంగా ప్రవర్తిస్తేమాత్రం ఈ ఉద్యమం నిరాటంకంగా సాగిపోతుంది.

తరువాత డా॥ టి. జ్ఞానరాజు, డా॥ విజయగోపాలరావు, డా॥ నందు సుబ్బారావుగార్లు పశుప్రదర్శనము పశువైద్యమును గురించి మాటాడిరి. పశుప్రదర్శనములో పాల్గొని గెలుపొందిన రైతులకు శ్రీ పి. శివశంకరంపిల్లె డిప్యూటీ కలెక్టరుగారు బహుమతుల నొసంగిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గాదె నాగభూషణరెడ్డిగారు అధ్యక్షులకును తదితర పెద్దలకును వందనములర్పించిరి.

(స్వ. వి.)

అభ్రకరసాయనం

ఇందు అభ్రకం, వజ్రం, వంగం, లవంగ, సుహాగ, నిశ్శాళ, పరిశం నన్నంది బళంచేయును. స్త్రీరుతుదోషములు పాడైపోవును. తులం రు 3/-

జోసో కెమికల్సు, కాకినాడ.





జపానీయులను తరిమి వేయుటకు—

శత్రువు నెదిరించుటకుగాను ధగ ధగ మండుచున్న కొలిమిలతోను, మరగ కాగిన ఆవిరియొక్క హిస్సింగు శబ్దముతోను, ఇండియా రైల్వేలు క్రమముగ తప్పకుండ మహా బ్రహ్మాండమైన యుద్ధ కార్యమును నిర్వర్తించుచున్నవి.

ఇక ఇండియా పోరాటములో అవిచేయు పనేమి?

వినుడు.

ప్రతి దినము 3,408 బొగ్గు వాగన్లు యెత్తబడు చున్నవి.

ప్రతి దినము మన సేనలకు. స్వాబ్రటీలకు అవసరమగు ముఖ్యసరఫరాలతో 20,546. అన్ని రకములగు వాగన్లు గమ్యస్థానమునకు చేరు చున్నవి.

ప్రతి దినము 40,000 మైళ్ల పొడవుగల రవాణా బాటలపైన ఏడువందల అరువై లక్షల టన్నుల-మైళ్లు ప్రయాణము చేయు చున్నవి.

ప్రతి దినము 3,965 ప్యాసింజరు రైళ్లు నడుచు చున్నవి.

ప్రతి దినము 17,07,047 మంది ప్రయాణీకులు, త్వరితముగాను, సురక్షితముగాను వారి వారి గమ్యస్థానములకు గొంపోబడు చున్నారు.

అవసరమైనప్పుడు మాత్రమే ప్రయాణముచేసి ప్రయాణీకులైన మనముకూడ తోడ్పడవచ్చును. జపానీయులను ఆసాంతముగ అణగద్రొక్కుటకు రైళ్లు. గూడ్సు బళ్లు అవసరము. వీటికి ముందు మనము అవకాశ మివ్వవలెను.

రైళ్లు చేయవలసిన పని యెంతోవున్నది

యుద్ధ సామగ్రుల రవాణాలకు అవకాశ మివ్వండి

దేశీయ యుద్ధ రంగమును నిర్మింపుడు

NG5

అజీర్ణాన్నిపారద్రోలండి!

దిక్కుమాలిన అజీర్ణమును పారద్రోలి, జీర్ణవ్యవస్థను, మాంసాలు జీర్ణక్రియ చేకూర్చుటకు డైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated Magnesia' బిళ్లలుగాని లేక బొడ్డి పొడ్డునూనిని మీకు తొలిమనుడు. ప్రసంసంయేరు ఉండ్రుగు, జైసురేటెడ్ మెగ్నీషియా Bisurated Magnesia' ను వాడుడుడు, నిఫార్సుచేయుదురు. బిళ్లలుగాని, పొడ్డునూని, కిమ్మత్తు అందరివద్దను, స్టోర్లలోను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 3

FREE

EARN Rs 10/- PER DAY. You can easily earn Rs ten per day without any investment in your spare time. No labour No secrecy Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE

LONDON C. COMPANY, P.B. No. 165, (A.P.M.) LAHORE.

ముఖ్య విషయాలు

1. "నిక్సాల్" ప్రక్రియలో రహస్యమేమీ లేదు.
2. "నిక్సాల్" మంచి ఆరోగ్యమును చేకూర్చు వస్తువులతో తయారుచేయబడినది. దాని నెవ్వరు కాదనలేరు.
3. "నిక్సాల్" ను వయోవృద్ధు లందరూ కూడా ఒకే ప్రయోజనానికి సేవించవచ్చును.
4. "నిక్సాల్" ప్రక్రియయొక్క గుణము, దానియొక్క ప్రయోజనములను పట్టి చూస్తే దానివెల చాలా తక్కువ.
5. "నిక్సాల్" దేశమంతటా మంచి కమిస్టులచే అమ్మబడుచున్నది.

ఇరతాలకు సోల్ ఏజంట్లకు వ్రాసుకొనిన ఉచితంగా పంపబడును.

NASH & ELLIS,
PROSPECT CHAMBERS ANNEXE,
HORNBY ROAD,
BOMBAY.



నూతనపరిశోధనల ఫలితము

మూత్రనాళమందలి మంట, చురుకు, పోటు, స్రావము, వాపు, మేహవ్యాధి, అన్ని మూత్రవ్యాధులు, నూతనమైనవి, ప్రాతవి, అన్నిటిని ఇతరౌషధములకంటె బాగుగ కుదుర్చును.

ఈశ్వర్సు
గనోక్వెల్

గొప్ప మందుల షాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127, మద్రాసు.

భారతఅసెంబ్లీలో చర్చ

(1-వ పేజి తరువాయి)

ఈ శాసనసభలు వాటి ప్రయోజనకరమైన సంస్థలు. తమనిర్ణయములను గూర్చియు, చర్యలను గూర్చియు ప్రజలేమి తలచుచున్నారో ప్రభుత్వమువారు తెలిసికొనగోరుచున్నారు. ప్రజాభిప్రాయం తెలుపుటకుతరుచుగా సభలు జరుగవలెనను కోర్కెయెడల ప్రభుత్వము వారికి సానుభూతికలదు. సభను తరచుగా జరుపుటకు కొన్ని ఆటంకములు కలవు. రైళ్ళలో జాగాలేదు. ఢిల్లీలో వసతులు లేవు. సభలవల్ల దేశపరిపాలనకు గూడ ఆటంకములు కలుగును. ఈ సమావేశములో ఒక సభ్యుడు ఒక రోజున 18 ప్రశ్నలడిగిన వీటికి ప్రత్యుత్తరములు తయారుచేయుటకు రెండురోజులు పట్టెను. ఈ యిబ్బందులున్నప్పటికి సభవారుకోరుచో తరుచుగా సభలు జరుపుటకు గవర్నరుజనరలు సిద్ధముగా నున్నాడు.

చాలమంది సభ్యులు తీర్మానమును సమర్థించిరి. ఢిల్లీలో ఎండెవిపరీతముగా నుండుటచే, గనుక జూలై సమావేశమును సిమ్లాలో జరుపవలెనని లాలా చందు నెవ్రాయి గారనిరి.

ప్రశ్నలవిషయమై ప్రస్తావించినందులకు జయుద్దీన్, అజహారాలీ గారలు అసమ్మతి తెలిపిరి. తగినన్ని ప్రశ్నలు వేయబడుట లేదని జయుద్దీన్ గారనిరి.

ప్రతిపాదనము ఉపసంహరించుకొనబడెను.

భారతదేశమునుండి ఎగుమతులు

ఎగుమతులను గూర్చియు, ఇతర దేశములతో భారతదేశ సంబంధములను గూర్చియు చర్చించుటకు హుస్సేన్ భాయ్ లాల్జీ గారొక కోత తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వ వైఖరి వివరణ

ప్రభుత్వవైఖరిని వాణిజ్యశాఖ బాయింటు సెక్రిటరీ వివరించుచు యుద్ధ ప్రయత్నమునకు అంతరాయములేకుండ ఎంతసరుకు ఎగుమతి చేయవీలగునో అంతసరుకే ఎగుమతి చేయుటయు, సాధ్యమైనంతవరకు విదేశమార్కెట్లతో సన్నిహితసంబంధ మేర్పరుచుటయు ప్రభుత్వవాలిసీ యని చెప్పెను. తూర్పు ఆఫ్రికాతో వాణిజ్యము విషయమై ప్రస్తావించుచు ఈ వాణిజ్యమునందు సాధారణవర్తకమార్గములు తారుమారు కాకుండ ప్రభుత్వమువారు చూచెదరనియు, ఈ దేశపు దినుసులను కొనుగోలుచేయుటకు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వము ప్రయత్నించుట లేదనియు, ధరలను కంట్రోలుచేసి, దినుసులను సరిగా వినియోగించుకొనుటకు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వము ప్రయత్నించుచుండవచ్చుననియు పిళ్లెగారు చెప్పిరి. తీర్మాన ముపసంహరించుకొనబడెను.

భారతనాయకుల యిబ్బందులు

వాణిజ్య శాఖక్రిందనున్న పనివారిస్థితిని, నావికులస్థితిని చర్చించుటకుగాను హుస్సేన్ భాయ్ లాల్జీగారొక కోత తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వ ప్రత్యుత్తరము

వాణిజ్యశాఖ పక్షమున పిళ్లెగారు ప్రత్యుత్తరమొసంగుచు ఈ నావికుల కష్టముల ప్రతిపాదకుడు వర్ణించినంత దుర్భరముగా లేవనియు, ఆలస్యముగా జీతములిచ్చినట్లు తనకు తెలియగాలేదనియు, తెలియవచ్చుచో విచారణజరుప ప్రభుత్వమువారు సిద్ధముగా నున్నారనియు, ఈ దేశమునందలి రేవులలో భారత నావికులకు సౌకర్యములు చేయబడెననియు చెప్పెను.

తీర్మానము వోటులేకుండ నిరాకరింపబడెను.

భారతదేశమునకు ఏకభాష

బ్రాడ్ కాస్టింగు శాఖ ఉద్యోగములలోను భాషలోను, ప్రోగ్రాములలోను మహమ్మదీయులకు యేర్పడిన కష్టములను చక్కించుటకై ముస్లిమ్‌లీగు పార్టీవారు ప్రతిపాదించిన కోత తీర్మానము భారత అసెంబ్లీలో 31-14 వోట్లచే నిరాకరింపబడెను.

నవాబు సిద్దిక్ అలీఖానుగారు ప్రతిపాదనము గావించుచు, భారతీయులందరికి తెలియు ఉర్దూభాషను వాడుటకు బదులు ఆల్ ఇండియా రేడియోవారు సంస్కృత హిందీ పదములను వాడుచున్నారనియు, ఈస్యాస్పదమగు పదములను సృష్టించుచున్నారనియు చెప్పెను. మహమ్మదీయులకు రుచించు ప్రోగ్రాములు లేకున్నవి. కొంతమంది గాయకులకు, అభిమానము మాపుచున్నారు. మహమ్మదీయులకు ఉద్యోగములు 100 కి 96 వంతులుగా మాత్రమే యున్నవి అని ఆయనచెప్పెను.

ఈ శాసనసభలు వాటి ప్రయోజనకరమైన సంస్థలు. తమనిర్ణయములను గూర్చియు, చర్యలను గూర్చియు ప్రజలేమి తలచుచున్నారో ప్రభుత్వమువారు తెలిసికొనగోరుచున్నారు. ప్రజాభిప్రాయం తెలుపుటకుతరుచుగా సభలు జరుగవలెనను కోర్కెయెడల ప్రభుత్వము వారికి సానుభూతికలదు. సభను తరచుగా జరుపుటకు కొన్ని ఆటంకములు కలవు. రైళ్ళలో జాగాలేదు. ఢిల్లీలో వసతులు లేవు. సభలవల్ల దేశపరిపాలనకు గూడ ఆటంకములు కలుగును. ఈ సమావేశములో ఒక సభ్యుడు ఒక రోజున 18 ప్రశ్నలడిగిన వీటికి ప్రత్యుత్తరములు తయారుచేయుటకు రెండురోజులు పట్టెను. ఈ యిబ్బందులున్నప్పటికి సభవారుకోరుచో తరుచుగా సభలు జరుపుటకు గవర్నరుజనరలు సిద్ధముగా నున్నాడు.

చాలమంది సభ్యులు తీర్మానమును సమర్థించిరి. ఢిల్లీలో ఎండెవిపరీతముగా నుండుటచే, గనుక జూలై సమావేశమును సిమ్లాలో జరుపవలెనని లాలా చందు నెవ్రాయి గారనిరి.

ప్రశ్నలవిషయమై ప్రస్తావించినందులకు జయుద్దీన్, అజహారాలీ గారలు అసమ్మతి తెలిపిరి. తగినన్ని ప్రశ్నలు వేయబడుట లేదని జయుద్దీన్ గారనిరి.

ప్రతిపాదనము ఉపసంహరించుకొనబడెను.

భారతదేశమునుండి ఎగుమతులు

ఎగుమతులను గూర్చియు, ఇతర దేశములతో భారతదేశ సంబంధములను గూర్చియు చర్చించుటకు హుస్సేన్ భాయ్ లాల్జీ గారొక కోత తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వ వైఖరి వివరణ

ప్రభుత్వవైఖరిని వాణిజ్యశాఖ బాయింటు సెక్రిటరీ వివరించుచు యుద్ధ ప్రయత్నమునకు అంతరాయములేకుండ ఎంతసరుకు ఎగుమతి చేయవీలగునో అంతసరుకే ఎగుమతి చేయుటయు, సాధ్యమైనంతవరకు విదేశమార్కెట్లతో సన్నిహితసంబంధ మేర్పరుచుటయు ప్రభుత్వవాలిసీ యని చెప్పెను. తూర్పు ఆఫ్రికాతో వాణిజ్యము విషయమై ప్రస్తావించుచు ఈ వాణిజ్యమునందు సాధారణవర్తకమార్గములు తారుమారు కాకుండ ప్రభుత్వమువారు చూచెదరనియు, ఈ దేశపు దినుసులను కొనుగోలుచేయుటకు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వము ప్రయత్నించుట లేదనియు, ధరలను కంట్రోలుచేసి, దినుసులను సరిగా వినియోగించుకొనుటకు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వము ప్రయత్నించుచుండవచ్చుననియు పిళ్లెగారు చెప్పిరి. తీర్మాన ముపసంహరించుకొనబడెను.

భారతనాయకుల యిబ్బందులు

వాణిజ్య శాఖక్రిందనున్న పనివారిస్థితిని, నావికులస్థితిని చర్చించుటకుగాను హుస్సేన్ భాయ్ లాల్జీగారొక కోత తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వ ప్రత్యుత్తరము

వాణిజ్యశాఖ పక్షమున పిళ్లెగారు ప్రత్యుత్తరమొసంగుచు ఈ నావికుల కష్టముల ప్రతిపాదకుడు వర్ణించినంత దుర్భరముగా లేవనియు, ఆలస్యముగా జీతములిచ్చినట్లు తనకు తెలియగాలేదనియు, తెలియవచ్చుచో విచారణజరుప ప్రభుత్వమువారు సిద్ధముగా నున్నారనియు, ఈ దేశమునందలి రేవులలో భారత నావికులకు సౌకర్యములు చేయబడెననియు చెప్పెను.

తీర్మానము వోటులేకుండ నిరాకరింపబడెను.

భారతదేశమునకు ఏకభాష

బ్రాడ్ కాస్టింగు శాఖ ఉద్యోగములలోను భాషలోను, ప్రోగ్రాములలోను మహమ్మదీయులకు యేర్పడిన కష్టములను చక్కించుటకై ముస్లిమ్‌లీగు పార్టీవారు ప్రతిపాదించిన కోత తీర్మానము భారత అసెంబ్లీలో 31-14 వోట్లచే నిరాకరింపబడెను.

నవాబు సిద్దిక్ అలీఖానుగారు ప్రతిపాదనము గావించుచు, భారతీయులందరికి తెలియు ఉర్దూభాషను వాడుటకు బదులు ఆల్ ఇండియా రేడియోవారు సంస్కృత హిందీ పదములను వాడుచున్నారనియు, ఈస్యాస్పదమగు పదములను సృష్టించుచున్నారనియు చెప్పెను. మహమ్మదీయులకు రుచించు ప్రోగ్రాములు లేకున్నవి. కొంతమంది గాయకులకు, అభిమానము మాపుచున్నారు. మహమ్మదీయులకు ఉద్యోగములు 100 కి 96 వంతులుగా మాత్రమే యున్నవి అని ఆయనచెప్పెను.

క్రొత్తపైము

మార్చు విషయము ఆలోచనయందున్నది

ఢిల్లీ, మార్చి 9:—

ఎండాకాలములో ప్రస్తుత స్టాండర్డ్ పైమును మార్చవలెనా లేదా యను విషయమును ప్రభుత్వమువారు విచారించుచున్నారని భారతశాసనసభలో ప్రశ్నోత్తర సమయమున హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెల్ గారు ప్రకటించిరి.

పీర్ పగారో రొక్కము జప్తు

"పీర్ నాయకుడను పీర్ పగారోకు జెందిన 3 లక్షల 86 వేల విలువగల బంగారము వండిని, రొక్కమును ప్రభుత్వమువారు జప్తుచేసిరి. నాకు తెలిసినంతవరకు ఆయన స్థిరాస్తిని జప్తుచేయలేదు" అని ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు యుద్ధశాఖ కార్యదర్శి త్రివేదీ గారు చెప్పిరి.

రిసాయత్ సంపాదకుని అరెస్టు

1942 సం॥ ఆగస్టులో అరెస్టు చేయబడియుండిన రిసాయత్ పత్రికాధిపతి సర్దార్ దివాన్ సింగుగారి విషయమై వేయబడిన ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు, ప్రజాక్షేమమునకును, క్రమ పరిపాలనమునకును భంగము కలుగునట్లు ప్రవర్తింపకుండ చేయుటపుగాను ఆయన అరెస్టుచేయబడెననియు, దివాన్ సింగుగారు భారతజాతీయ కాంగ్రెసులో సభ్యుడొకాడో తెలియదు గాని ప్రభుత్వ వ్యతిరేక కార్యములలో ఆయన పాల్గొనుచుండెననియు, దొంగనాణెములు సృష్టించుకేసులో ఆతడు విడుదలగుటకును, గత సంవత్సరము ఆగస్టులో అరెస్టగుటకును యెట్టిసంబంధము లేదనియు సర్ రెజినాల్డు మాక్సువెల్ గారు చెప్పిరి. రిసాయత్ ప్రచురణకర్త క్రొత్త డిక్లరేషనుకు అవసరమగు 2500 రూపాయల ధరావతు కట్టుచో, పత్రికను మరల సాగింపవచ్చునని మాక్సువెల్ గారనిరి.

అఖిలభారత ఇండియన్ క్రైస్తవుల సమావేశం

బొంబాయి, మార్చి 9:—

మార్చి 19 వ తేదీని ఢిల్లీలో జరగబోవు అఖిలభారత ఇండియన్ క్రైస్తవుల మహాసభలో గాంధిగారిని వెంటనే ఎట్టి షరతులేక విడుదల చేయాలనియు అట్లు చేసినచే ప్రతిష్టంభన తొలగుననియు సూచిస్తూ ఒక తీర్మానమును తాను ప్రతిపాదింపదలచి యున్నట్లు మిసిస్ నైలెట్ అల్వాగారు నోటీసు యిచ్చియున్నారు.

జఫరాలీఖాను, నవాబ్‌జా దాలికాయతాలీఖాను, డా. సర్. జయుద్దీన్ గారలు ప్రతిపాదనమును సమర్థించిరి.

హిందూసభ్యుల వైఖరి

దేశప్రజలకు సామాన్యముగా తెలియు భాషను వాడవలెనని పండిత నీలకంఠదాసు జమ్నాదాసు మెహతాగారలు చెప్పిరి. బ్రాడ్ కాస్టింగుశాఖలో జీతములు బహుతక్కువగా నుండెననియు, ఇందువల్ల సమర్థులు వదలిపెట్టి వెళ్లుచుండిరనియు మెహతాగారనిరి. భాయ్‌పరమానందుగారు ప్రతిపాదనమును ప్రతిఘటించిరి.

ప్రభుత్వసభ్యుని ప్రకటన

దేశరక్షణశాఖ సభ్యుడు సర్ ఫిరోజ్ ఖానూనూగా రిట్లు చెప్పిరి:—

భారతదేశమునకు ఏకభాష యేర్పడు విషయమై నేను చాల శ్రద్ధవహించుచుండుటచే, ఈ చర్చలో శ్రోతృత్వముకలిగించుకొనుచున్నాను. ఏ భాషలోనుండియైనను సరళములభమైన పదములను వాడుటకు ప్రతిపక్షవర్గమువారు ఆక్షేపించియుండలేదు. ఉర్దూలేక హిందూస్థానీభాష అందరికిఅర్థమగును. దానిలో ఆంగ్ల, ఫ్రెంచి, సంస్కృత, అరబ్బీ, పర్షియను పదములు కలవు. ఈ భాష దినదినాభివృద్ధి నొందుచున్నది. దక్షిణాదివారుగూడ ఈ భాషను 10 వారములలో నేర్చుకొని యితరులతో మాట్లాడగలుగుచుండిరి. దేశమంతటికి ఒకే భాష నేర్పరుచు ప్రయత్నమునందు ప్రజలు సహనభావముతోను సహకార భావముతోను ప్రవర్తింపవలసియున్నది.

సర్ రెజినాల్డు మాక్సువెల్

హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెల్ గారిట్లు చెప్పిరి:—ఈ శాఖలో జీతములు తక్కువే. వానిని హెచ్చించు ఆలోచనలు జరుగుచున్నవి.

ప్రత్యేక యోగ్యతలు కావలసిన ఉద్యోగములకు తప్పతక్కిన అన్ని ఉద్యోగములకు 'కమ్యూనల్ అగ్రీడు' వర్తించుచున్నది. మహమ్మదీయులకు 100 కి 25 వంతులు ఉద్యోగములు లభించుచున్నవి. శాస్త్రపరిజ్ఞాన మవసరమగు పనులలో మహమ్మదీయులు తక్కువే. ఎక్కువమందికి ప్రవేశమొసంగుటకు ప్రత్యేక ప్రయత్నములు జరుగుచున్నవి.

ప్రోగ్రాములు వినువారికి రుచించునవిగా నుండవలసియున్నది.

రేడియో కార్యక్రమములో కేవలము మత సంబంధమగు ప్రోగ్రాములకు తగ్గింపరాదు. సాంఘిక విషయములను తగ్గింపవలెను.

మద్రాసు సెక్రటేరియటు

తిరిగి ఫోర్టుకు మార్చబడును

మదరాసు; మార్చి 10:—సెంట్రల్‌పట్టులోని పచ్చయప్ప కళాశాల భవనం నుంచి సెక్రటేరియటు ఆఫీసులను తిరిగి ఫోర్టుసెంటు జార్జికి మార్చుటానికై ప్రభుత్వంవారు నిర్ణయించారు. మదరాసునగరం నలుపలమార్చుకోబడిన ఆఫీసరులకు తిరిగి తమకచేరీలను మదరాసుకు రప్పించుకోవలసినదిగా ఉత్తరువులు పంపించారు. సెంట్రల్ నుంచి సెక్రటేరియటు ఫోర్టుకు రావటంతోటే, పుదుకమండలంలో వున్న సెక్రటేరియటు ఆఫీసులుకూడా మద్రాసుకురాగలవు. రెండు మూడు నెలల్లో ఈ యేర్పాటులన్నీ పూర్తికాగలవని అనుకుంటున్నారు.

స్వమాపణనై విద్యార్థుల విడుదల

గతమాసం 18 వ తేదీని దేశరక్షణ నిబంధనల క్రింద నేరమునకు మూడో రాజధాని మేజిస్ట్రేటుచే శిక్షింపబడిన మేరీరాణీ కాలేజి విద్యార్థిని యం. లలితారావు కన్యకుమాపణ దెలిపి రూ 500 పూచీ కత్తు నొసటచే విడుదలచేయబడెను.

24-2-43 తేదీన మూడుమాసాల కఠిన శిక్ష విధింపబడిన శ్రీ బి. యస్. వి. మణి అను విద్యార్థికూడా క్షమాపణ నొసగినందున విడుదలచేయబడెను.

ఆర్. మృత్యుంజయ్, ఆర్. రామచంద్రన్ అను విద్యార్థులు క్షమాపణ దెలుపుటవల్ల వారినికూడా విడుదలచేయుటకు ఉత్తరువు చేయబడినదని తెలుస్తున్నది.

ఆకస్మిక ప్రమాదం

ఈ నాళ ఉదు 11 గంటలకు మదరాసు హైకోర్టువద్ద శ్రీ సుందరరాజన్ అను నతడు సైకిలును తొక్కుచూ 30101 ట్రాముబండికి అడ్డముగా వెళ్లగా ఆ బండి తగిలి గాయపడెను. ఏ. ఆర్. పి. వారు ఆతనికి చికిత్స నొసగిరి.

కీ॥ శే॥ సర్. కె. వి. రెడ్డినాయుడు స్మారక నిధి

సర్. కె. వి. రెడ్డినాయుడు స్మారక నిధికి మద్రాసు గవర్నరు రూ 500/- విరాళమిచ్చెనని కార్యదర్శి శ్రీ రామానుజరావు నాయుడుగారు తెలుపుచున్నారు.

రాకపోకలు

యం. యస్. యం. రైల్వే చీఫ్ ఆపరేటింగు సూపర్నింటెంటు ఆర్. డి. కే. మెయనార్డుగారు, పూనానుండి నిన్నసాయంత్రం చెన్నపురికి తిరిగివచ్చిరి. గవర్నరు సలహాదారు డి. యస్. స్ట్రాతీగారు, నిన్నరాత్రి బళ్లారికి యారన్ కమిషనరు శ్రీ యస్. వెంకటేశ్వరన్‌గారు కోయంబత్తూరుకు, కారాగృహముల ఇన్‌స్పెక్టరు జనరలు కె. క. జి. యస్. గిల్‌గారు, బళ్లారికి వెళ్లిరి.

ఇండియాప్రభుత్వ పౌరరక్షణశాఖ డైరెక్టరు జనరలు ఎ. డబ్ల్యూ. ఇ. బట్లన్‌గారు నేడుదయమున ఢిల్లీకివెళ్లిరి.

ద. ఇండియా టెన్నిస్ ఛాంపియనుషిప్ పందెములు

మచిలీపట్టణము, మార్చి 10:—

దక్షిణ యిండియా టెన్నిసుపోటీ పందెములు డబ్బుల్సు సెమీ ఫైనల్సులో ఎస్. శివస్వామి, ఎస్. కృష్ణస్వామి గార్లను 6-4, 8-6, 6-2, లతో ఎస్. భుజంగరావు ఎం. జానకిరామయ్య గార్లు వోడించిరి.

సింగిల్సు ఫయినల్సులో కాపినపతి గారికిని భాస్కరగారికిని పోటీజరిగినది. ఆట పూర్తికాలేదు. 9-7; 9-7; 6-8; 2-1.

బందరులో డా. కె. అహోబలరావు మెమోరియల్ దక్షిణ ఇండియా టెన్నిస్ ఛాంపియనుషిప్ పోటీపందెములలో నిన్నటిదినం జరిగిన ఆటల ఫలితము లీడిగువ ప్రకటింపబడినవి.

సింగిల్సు: సెమిఫైనల్సు బి. ఆర్. కాపినాపతి యం. జానకిరామయ్యను ఓడించిరి. (6-3; 6-1; 7-5.)

డబుల్సు సెమి ఫైనల్సు:—డి. యల్. నారాయణరావు యం. రామరావుగార్లు కాపినాపతి బార్కరుగార్లను ఓడించిరి. (5-7; 6-1; 4-6, 6-1; 9-7.)

(స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 10:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	80-0-0	81-0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి వెల

చెక్కురకం	170-0-0
ఎక్సుపెల్లర్	175-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి 18-8-9

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 205-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9	43-11-6

మదరాసులో కట్టెలధరలు వెంపకం

మదరాసు, మార్చి 9:—

మదరాసులో కట్టెల ధరలను చవుకు కట్టెలు టన్ను ఒక్కంటికి రూ 3 చొ॥నవనీ, అడవికర్ర టన్ను ఒక్కంటికి రూ 2 చొ॥ పెంచుచు ఉత్తరువులు జారీచేయబడినవి. ఇదివరకు నియమించిన కంట్రోలు ధరకు కర్ర తెప్పించి విక్రయించుట లాభం లేదుగావున ధర పెంచవలెనని వర్తకులును, మేయరు మున్నుసువారు కోరియున్నందున యిట్లు చేయబడెను.

ధరలు

క్రొత్త ధరల ప్రకారం చవుకు కర్ర చిల్లర డిపోలలో చీల్చకుండా ఉన్న గుండు (56 పౌ) కాల్వ ఒడ్డున 0-8-9 లో భాగంలో, 0-9-3, చీల్చిన కర్రలు కాల్వఒడ్డున 0-9-3, లో భాగంలో 0-9-9. అడవికర్ర గుండు కాల్వఒడ్డున చీల్చని 0-8-6, లో భాగంలో 0-9-0; చీల్చింది కాల్వఒడ్డున 0-9-0 లో భాగంలో 0-9-6. టోకు వ్యాపారస్తులు టన్ను చవుకు కర్ర, 19-8-0 చొప్పున అడవికర్ర 18-8-0 చొప్పున విక్రయించాలి. కాల్వఒడ్డు అవగా బకింగుహాం కాల్వకు 200 గజముల లోపల.

చక్కెర కోటా

మదరాసు నగరములో వినియోగింపవలసిన చక్కెర కోటా ఇదివరకు కన్న 2/5 వంతు తగ్గించబడినది.

మదరాసు మేయరుగారును కలక్టరుగారును నేడు మీరు సాహెబుపేట ట్రిప్లికేను మరికొన్ని చోట్ల బియ్యందుకాణాలవద్ద కుపోయి కొనేవారిని వరుసగ క్యూపద్ధతి నిలపెట్టే యేర్పాటులు చేయించిరి. బియ్యం కొరకు జనం యీ వూరులో యింకను కిటకిటలాడుతున్నారు.

కట్టెలధర ప్రభుత్వమువారు పెంచినందున త్వరలో చవుకుకర్ర వర్తకులు తెప్పించగలరని తగినంత సరకు నగరంలోకి వస్తుందని ఎంచబడుచున్నది.

కలక్టరుగారు అత్యావసరసమయంకొరకు దాచియుంచిన సరకునుండి 10,000 టన్నులు విక్రయానికి విడుదలచేయ నిశ్చయించిరి

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 10:—		1-0 నం
సవరను 1-కి	(తోకు ధర)	49-4-0
సవరను 1-కి	(చిల్లర ధర)	49-8-0
పెట్లా బంగారు	(తులం)	68 11-0
గోల్డు మూసా తులము 1-కి		68-8-0
సీమవెండి తులము 100-కి	(రాడి)	107-4-0
వెండి తులం 1-కి		1 1 6

శ్రీ లక్ష్మణన్ చెట్టియార్ శవ విచారణ

మదరాసు, మార్చి 10:—

నిన్న మదరాసుకు వచ్చిన తిరువేంద్రం ఎక్స్‌ప్రెసులో చనిపోయి పడియుండిన ఇండియన్ బ్యాంకు డైరెక్టరు శ్రీ లక్ష్మణన్ చెట్టియార్ గారి శవముపై విచారణ సాయంత్రం జరిగెను. మెడమీద కలిగిన గాయాల వల్ల ఆతనికి మరణం సంభవించినట్లు తీర్పు ఒసగబడెను.

శ్రీ చెట్టియార్ ప్రయాణం చేసిన 1 వ తరగతి పెట్టెకు పక్కపెట్టెలో నుండిన కేప్టెను హ్యూస్ గారు ఆ సంభవం విషయమై తనకేమీ తెలియదనిరి.

చనిపోయిన చెట్టియార్‌యొక్క సమీప్తా గోపాలకృష్ణయ్యరు, పనివాడు వేలు అనువారినికూడా విచారించిరి. శవపరీక్ష అనంతరం శవము బంధువులకు ఒప్పగింపబడెను. అంత్యక్రియలు మైలాపూరు శ్మశానమున సాయంత్రం జరిగెను.

శ్రీ లక్ష్మణచెట్టియార్ పతి, ఆతని జ్యేష్ఠపుత్రుడు శ్రీ పెయ్యప్ప చెట్టియారు నిన్నరాత్రి దేవకోటకు వెళ్లిరి.

విచారణ నిమిత్తం రైల్వేపోలీసులు శ్రీ చెట్టియారు పనివాడను వేలూ అనువానిని స్టేషనులో నుంచియున్నారు. నేరస్థుని ఆచూకీపట్టాలని అన్ని ముఖ్యస్థలములకు తంతివార్తలను పోలీసులు పంపియున్నారు.

శ్రీ చెట్టియారు సామానులలో సుమారు 2000 రూపాయలుండిన ఒక పైకంసంచి ఒక బంగారు చేతిగడియారము కన్పించలేదని తెలుస్తున్నది.

మీ వెంద్రుకలను కాపాడుకుడు మార్గము

మీ వెంద్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది... చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది. మరియు దాని అద్వితీయమైన సువాసన పేరుకు తగినట్లు పని చేస్తుంది

1 సీసా రూ. 1. 3 సీసాలు రు. 2/13. వి పి. ఖర్చులు వేరు.

రు 0-0-9 స్టాంపులు పంపిన్నా పాంపిలు పంపబడును.

అన్ని హోట్ల దొరకును.
సోల్ ఏజంట్లు

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.

నెరసిన వెంద్రుకలు

రంగులువేసుకోవద్దు. మా సుగంధపు తైలమునాసెను వాడండి. నెరసిన మీ తలవెంద్రుకలు నల్లపడి, మళ్లీ 60 సంవత్సరాలవరకు నెరయవు. దృష్టి బాగుపడుతుంది. తలనొప్పి పోతుంది. కొన్ని వెంద్రుకలు మాత్రమే నెరిసినరు 2 లు. ఎక్కువగా నెరుస్తేరు 3-8-0 లు దాదాపంతా నెరిసిపోతే రు 5 లు గుణమియ్యనిచో ధరకు రెట్టింపు వాపసు.

తెల్ల కుష్టు, బొల్లి.

ఈ ఔషధాన్ని కొలది దినాలు వాడు సరికే, తెల్లకుష్టు, బొల్లి పూర్తిగా నయమౌతవి. వందలకొలది వైద్యులకు, కవిరాజులకు, ప్రకటనదారులకు చూపి నిరాశచెందినబరులు, ఈ ఔషధాన్ని వాడి పోగొట్టుకొనండి. 15 రోజులకు సరిపోవుమందు రు 2

నిగ్రహమాత్రలు

సాయంత్రం ఒక్కమాత్ర వేసుకుంటే చాలు, తీరని ఆతురం కలుగుతుంది. కోల్పోయిన పురుషత్వాన్ని చేకూర్చి, నిగ్రహశక్తిని నిమిషాలమీద కలుగజేస్తుంది ఒక్కమాటు వాడితే, దాని అద్భుతశక్తిని మళ్లీ మరచిపోలేరు. వెల 16 మాత్రలు రు 1.

సంతానప్రతిరోధం

సంతాన నిరోధానికి యీమందు నెలకు రెండు లేక మూడురోజులు మాత్రమేవాడవలెను. ఒక సంవత్సరానికి రు. 3-లు. ఆసలు సంతానం కలుగకుండుటకు, వెల రు 2 లు.

ఆరోగ్యాన్ని కాపాడు

Vaidyaraj AKHIL KISHORE RAM
No 74, P O Katrisarai (Gaya)



ప్రొడ్యూసర్ గాస్ ప్లాంట్

ఇండియా మొత్తంలో 4000 లమంది యజమానులు—వారి బస్సులూ లారీలకు టి. వి. యస్. యూనిట్లు అమర్చడమే ఖర్చు తగ్గించుకొనడానికి మార్గం అని దానా తెలుసుకున్నారు. ఎంచేతనంటే టి. వి. యస్. యూనిట్లు అతి సవీనమైన డిజైనులో ముచ్చటగా వుంటవి. చక్కగా పనిచేస్తాయి. వీటిని అమర్చడమేనా. వుపయోగించడమునైనా. అతి సులభమైన పని. పైగా వీటి విలువదాని అంతటదే అనే కార్డిగాలంలోనే వచ్చేస్తుంది. వీటిలోని కొన్ని ప్రత్యేక విశేషాలు:

• స్టార్టింగ్ సులభం: ఇంత పెట్రోలు కాకుండా కాలం చేయడం
• ట్రబుల్ ఫ్రీ సర్వీసు: మరియు ఎలాంటి ఆటంకాలూ లేకుండా నిరంతరాయంగా పనిచేస్తుంది.
• ఉపయోగ సహాయం: పంపులూ అంతటా రిప్లేస్‌మెంట్సు అంటివి అందుబాటులో వుండడమే కాకుండా సులభమూ చౌకైనవి.
• బరువు తక్కువ: అదుపులోనూ పంపిణీలు అన్నివైపులా సమానంగా వుండుటవల్ల ప్రెస్టు ఆరగడం తగ్గిస్తుంది. తద్వారా సులభమూ మెప్పుకల దిస్తుంది.
• నీటివైన స్వయంచాలం: పెండివైనవా పాకేలా సమానంగానుండే, మిశ్రమైన అలాగా.

దీని పనితనాన్ని ఉపయోగాన్ని చూపమని డీలర్ స్ట్రేటర్లని అడగండి.

టి.వి.సుందరం అయ్యంగార